నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 21, అక్టోబర్ 2023 16 పేజీలు



# ఉమ్మడి జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ఎన్నికల పర్సస్ సెక్రెటరీ సమీక్ష



భువనగిరి ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ ఉమ్మడి జిల్లాల కలెక్టర్‌లతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

16లో...

# సరిహద్దుల్లో గట్టి నిఘా



- ప్రత్యేక తనిఖీ బృందాలు
- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు
- అందుబాటులోకి సి విజిల్ యాప్

ప్రభాతవార్త సూర్యాపేట : రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నిర్వహణకుగాను ఈనెల 9న ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేయడంతో తనిఖీలు ముమ్మరమయ్యాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఒకవైపు పోలీస్‌శాఖ, మరోవైపు టాస్క్‌ఫోర్స్ బృందాలు, ఎన్నికల యంత్రాంగం నిఘా పెంచింది. ఎలాంటి ఆధారాలు లేకుండా నిత్యం తరలిస్తున్న డబ్బు, బంగారం, చీరెలు తదితర వస్తువులను పట్టుకొని సీజ్ చేస్తున్నారు. దీంతో ప్రతి ఒక్కరు అలర్ట్ అయ్యారు. అంతర్‌రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు కొనసాగిస్తున్నారు. గట్టి నిఘా ఉన్నప్పటికీ పలువురు నగదు, బంగారం, మద్యం తరలిస్తూ పట్టుబడుతున్నారు. సరైన ఆధారాలు చూపించకపోవడంతో కేసుల పాలవుతున్నారు. రెవిన్యూ, ఎక్సైజ్, పోలీస్, అటవీ, ఐటి శాఖల అధికారులు ఈనెల 9 నుండి తనిఖీలు నిర్వహిస్తూ ఎన్నికల కోడ్ అమలుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

2 పేజీలో...



# అసలు అధ్యక్షుడు ఖర్గేను మూలన పడేసిన గాంధీ కుటుంబం



- కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరం
- కేసీఆర్ వల్లే తెలంగాణ సస్యశ్యామలం
- బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం
- విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట ప్రభాతవార్త : ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అసలు అధ్యక్షుడు ఖర్గే ను మూలన పడేసిన గాంధీ కుటుంభం కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరం గా ఉందని సూర్యాపేట శాసన సభ్యులు,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూర్యాపేట లోని జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడిన మంత్రి నిన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.

2లో...



## మునుగోడులో 26న సిఎం కెసిఆర్ బహిరంగ సభ

భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్‌పి కె.అపూర్వరావు



16

## ఎన్నికల సీజన్‌తో పల్లెల్లో పేట్రేగిపోతున్న

# లిక్కర్ మాఫియా

- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- నిషేధిత ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు
- ప్రతి అమ్మకానికో రేటు ..

చింతలపాలెం, ప్రభాతవార్త పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీకొకటి వెలుస్తున్నాయి. ఎక్కడ చూసినా కిరాణం షాపుల మాదిరిగా బెల్ట్ షాపులు వెలిసి మద్యం అమ్మకాలు గ్రామాల్లో పెరిగాయి. ఒక పక్క అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా బెల్ట్ షాపుల మద్యం అమ్మకాలు మాత్రం ఆగడం లేదు. చింతలపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుండి మొదలుకొని అర్ధరాత్రి వరకు అన్ని రకాల విస్కీలు, బ్రాందీ, బీర్ల అమ్మకాలు జోరుగా సాగుతుండటంతో మద్యం ఏరులై పారుతోంది. గ్రామాల్లో అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా నివారించాల్సిన ఎక్సైజ్ అధికారులు దాడులు, తనిఖీలు చేయకుండా వారు ఇచ్చే ముడుపులతో అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారు.

2 లో..



# సరిహద్దుల్లో గట్టి నిఘా..

మొదటి పేజీ తరువాయి

కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్స్ ఆదేశాల మేరకు చెక్‌పోస్టుల వద్ద నిఘా విస్తృతం చేశారు. సూర్యాపేట జిల్లాలోని రామాపురం ఎక్స్ రోడ్, మహంకాళిగూడెం, దొండపాడు, బుగ్గమాదారం, చిమిర్యాల, మఠంపల్లి, పులిచింతల ప్రాజెక్ట్ వద్ద 7 అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వచ్చీపోయే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అంతర్ రాష్ట్ర, జిల్లా చెక్‌పోస్టులన్నింటినీ పరిశీలించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు ఆయన పరిస్థితులను సమీక్షిస్తున్నారు. అదేవిధంగా జిల్లా సరిహద్దులైన టేకుమట్ల, మోతె, తిరుమలగిరి, మద్దిరాల మండలాల సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు కొనసాగిస్తున్నారు. నగదు, మద్యం రవాణాను అరికట్టేందుకు 4 స్టాటిటిక్స్, సర్వైలెన్ టీమ్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అంతేగాకుండా బెల్ట్ షాపుల్లో మద్యం నిల్వ ఉంచి అక్రమంగా అమ్ముతున్న వారిపై పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. కేసులు కూడా నమోదు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేసే నిమిత్తం సి విజిల్‌యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాజకీయ పక్షాల అభ్యర్థులు నగదు, మద్యం, ఓటర్లను ఆకర్షించేందుకు బహుమతులు పంపిణీ చేసినా ఈ యాప్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించినా, లౌడ్ స్పీకర్లు ఉపయోగించినా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. గూగుల్, యాపిల్ పే నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ యాప్‌ను ఫ్లయింగ్‌స్క్వాడ్‌తో అనుసంధానం చేశారు. 100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు చేసి ఫిర్యాదుదారుడికి తెలియజేస్తారు. మైక్, సౌండ్ సిస్టమ్ అనుమతికి ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. వివిధ పార్టీల అభ్యర్థులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ర్యాలీలు నిర్వహించుకోవాలి. ఈ విషయంలో పోలీస్‌శాఖ, ఎన్నికల అధికారుల నిఘా ఉంటుంది. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఉపయోగించే సామాగ్రి ధరలు జిల్లా కమిటి నిర్ణయం మేరకు ఉండాలి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని నమోదు చేయడానికి ఈ ధరలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈవిఎంలు, వివిప్యాడ్స్, ర్యాండమైజేషన్ పూర్తి గావించి జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రాల్లోని స్ట్రాంగ్‌రూంలలో భద్రపరిచారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల వివరాలను సేకరించడంలో వ్యయ పరిశీలకుల పర్యవేక్షణ ఉంటుంది. ఒక్కొక్క అభ్యర్థి ప్రచారం నిమిత్తం రూ.40లక్షలు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఖర్చుల వివరాలు నమోదు చేసేందుకు వ్యయ పరిశీలకులు రిజిస్టర్లను నిర్వహించాలి, ఖర్చుల వివరాలు తెలియపరచకపోతే వ్యయపరిశీలకులకు నోటీసులు జారీ చేయనున్నారు. డిసెంబర్ 5 నుండి 2024 జనవరి 4వ తేది వరకు అభ్యర్థుల ఖర్చుల వివరాలను తెలియపరచాల్సి ఉంటుంది. అదేవిధంగా డిజిటల్ లావాదేవీలను పరిశీలించడానికి ప్రత్యేక బ్యాకింగ్ సెల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. డిజిటల్ లావాదేవీలపై కూడా గట్టి నిఘా ఉంచి సమాచారం సేకరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఎన్నికల్లో నగదు, మద్యం అక్రమ పంపిణీ, బహుమతులను ఓటర్లకు పంపిణీ చేయకుండా ఉండేందుకు ఎన్నికల యంత్రాంగం, పోలీస్‌శాఖ, టాస్క్‌ఫోర్స్ బృందాలు డేగ కన్నుతో పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థులు, వివిధ పార్టీల నాయకులు జాగ్రత్తగా ఉండకపోతే కేసులపాలు కానున్నారు.

# అసలు అధ్యక్షుడు ఖర్గేను మూలన పడేసిన గాంధీ కుటుంబం

మొదటి పేజీ తరువాయి

రాహుల్‌కు ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతనే అని పేర్కొన్నారు. కుంభకోణాలకు , అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాహుల్ గాంధీ మాటలు విని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పగలు దొంగతనం చేస్తూ దొరికిపోయిన పగటి దొంగ రాసిచ్చిన స్క్రిప్టును రాహుల్ చదువుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల ఖర్చు రూ.లక్ష కోట్ల లోపే ఉంటుందని, అలాంటప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ ఎలా అంటారని ప్రశ్నించారు. ఇంత అవినీతి జరిగితే ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బస్సుయాత్ర తుస్సుమనడం ఖాయం అన్నారు .సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ అన్నారు. మోడీ దయా దాక్షిణ్యాల మీద బతుకుంది గాంధీ కుటుంబం అన్నారు.బోఫోర్స్ కేసులో పీకల లోతు కూరుకు పోయిన చరిత్ర గాంధీ కుటుంబానిదన్న మంత్రి, గుజరాత్ ఎన్నికల్లో అటువైపు చూడకపోవడమే కాంగ్రెస్, బిజెపి ల లాలూచీ రాజకీయాలకు నిదర్శనం అన్నారు.తెలంగాణ ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేక నే నోటికి వచ్చిన అబద్దాలు చెబుతున్రు అని మండి పడ్డారు.కాంగ్రెస్ నేతలకు జ్ఞానం, విజ్ఞానం, విచక్షణ లేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తో కాంగ్రెస్ బ్రతుకు నాశనం అయింది నే అవాకులు చవాకులు పలుకుతున్నారని అన్నారు.కేసీఆర్ మీద మాట్లాడటం అంటే సూర్యుడి మీద ఉమ్మివేయడమే అన్నారు. కేసీఆర్ వల్లే తెలంగాణ సస్యశ్యామలం అయిందని అన్నారు. ఏ యాత్ర ను చివరి వరకు ముగించిన చరిత్ర రాహుల్ కు లేదన్నారు. ఏ యాత్రలు బీఆర్ఎస్ జైత్రయాత్ర ను అపలేవన్నారు. తెలంగాణాలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం అన్నారు. కర్ణాటకలో ప్రజలకిచ్చిన హామీలన్నీ వందరోజుల్లోనే బొందపెట్టిన పార్టీ కాంగ్రెస్ అయితే,మ్యానిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ప్రభుత్వం కేసిఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు ఐదుగంటల కరెంట్, రైతులు పండించిన ధాన్యం కూడా కొనలేమని చేతులెత్తేసిన చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.రైతులకు 24 గంటలు నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తూ.. తెలంగాణలో సాగును సంబురంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ది అన్నారు. నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచి తెలంగాణలో నాటకాలకు తెరతీస్తే నమ్మేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపాల వెంకటనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యానారాయణ,మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ మాఫియా

మొదటి పేజీ తరువాయి

దీంతో గ్రామాల్లో మద్యం సేవించే ఎంతో మంది ఆరోగ్యాలు దెబ్బతినడంతోపాటు గ్రామాల్లో ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. వాస్తవంగా బెల్ట్ షాపులు లేవని ఎక్సైజ్ అధికారులు చెపుతున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతునాన్నయి. ఈ బెల్ట్ షాపుల్లో ఒక్కొక్క క్వార్టర్ బాటిల్‌కు రూ.20 నుండి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తూ గ్రామాల్లో మద్యం అమ్మకాల పేరిట కొత్త దోపిడి జరుగుతుంది. వాస్తవంగా ఎంఆర్‌పి ధరలకే మద్యం విక్రయించేలా, కల్తీ మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవలసిన ఎక్సైజ్, పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్ట్ షాప్ నిర్వాహకుల వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. దీంతో వారి వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు బీర్లుగా కొనసాగుతుంది. దాదాపుగా అన్ని గ్రామాల్లో లెక్కలేనన్ని బెల్ట్ షాపులు ఉన్నాయంటే ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మండలకేంద్రంలో చింతలపాలెంలో 2 వైన్ షాపులు ఉన్నప్పటికీ ఇక్కడ అనధికారంగా అనుమతులు లేని 10 బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు సమాచారం.

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు ..**

గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో కొత్త కొత్తగా బెల్ట్ షాపులు ఏర్పడి విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇక్కడి కిరాణా షాపులే బెల్ట్ షాపులుగా తయారవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జనే ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల్లోని బెల్ట్ షాపులు నిర్వహించే వారికి డోర్ డెలివరి ఇచ్చి బెల్ట్ షాప్‌లను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది ఎక్సైజ్ అధికారుల అవినీతి వల్ల గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అరికట్టాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా నిలిస్తే ఇలాగే ఉంటుందని వారంటున్నారు.

**నిషేధిత ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు ..**

ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని గ్రామాల్లో గ్రామానికి 8 నుండి 10 వరకు మద్యం అమ్మే దుకాణాలు ఉన్నాయి. పాఠశాలలు, గుడి పరిసరాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇదంతా నడుస్తున్నా.. ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మద్యం విక్రయించే బెల్ట్ షాపులపై కొరడా ఝులిపించాలని కోరుతున్నారు.

**పోలీసులు, ఎక్సైజ్ శాఖ వారికి ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం ..**

మండలంలోని బ్రాంది షాప్ యజమానులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్ముతున్నారు. అలాగే బ్రాంది షాపుల్లో పర్మిట్ పేరుతో ఉన్న చోటు కాకుండా అక్రమ సిట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో గ్రామస్తులు ఫిర్యాదుల ఎన్ని చేసినా అధికారులు వచ్చి తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వారిచే ముడుపులు తీసుకొని వెళుతున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని విమర్శలు గుప్పుమంటునాన్నయి.

**ప్రతి అమ్మకానికో రేటు ..**

మండలంలోని గ్రామాల్లో వెలిసిన బెల్ట్ షాపుల్లో అమ్మకాలకు ఒక కమీషన్ రేటును నిర్ణయించి నెలసరి మామూళ్లు తీసుకోవడంలో ఎక్సైజ్ అధికారులు పోటీ వసూళ్లకు దిగుతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే దాడులు చేసినట్లుగా నటిస్తూ మద్యం దొరికినా బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఒకవేళ ఎవరైనా దొరికితే కేసులు లేకుండా సంబంధిత అధికారుల వద్ద బైండోవర్ చేయకుండా వారిచ్చే డబ్బులు తీసుకొని ఎలాంటి కేసులు లేకుండా వదిలేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతున్నారు.

# అధికారులు ఎన్నికల విధులు బాధ్యతతో నిర్వహించాలి

## ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**నల్లగొండ అక్టోబర్** 20 :సెక్టార్ ఆఫీసర్లు నియోజకవర్గ ఆర్వోలతో సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు బాధ్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో ఆర్వోలు, ఏఆర్వోలు, సెక్టార్ ఆఫీసర్లు, ఇతర ఎన్నికలకు సంబంధించిన అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్ ఆఫీసర్లు ముఖ్యంగా కమిషనింగ్ పై దృష్టి సారించాలన్నారు. బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్,వి.వి ప్యాట్ లు, ఏ విధంగా ఉపయోగించాలి సూచనలు చేశారు. అదేవిధంగా నోటా బటన్ కచ్చితంగా ఉండాలన్నారు. సెక్టార్ వారిగా ఫామ్ 20 (డి) కింద సేకరించిన వివరాల ప్రకారం ఎంతమంది అర్హులు ఉన్నారని పోలింగ్ స్టేషన్లు, మండలాల వారిగా అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవెల్ లో ఓటింగ్ విధానం పై అవగాహన కార్యక్రమాల వివరాలు, జరిగిన ప్రదేశాలకు సంబంధించిన విషయాలు అధికారులు కలెక్టర్ కు అధికారులు వివరించారు. కొత్త ఓటర్లు, నైతిక ఓటు హక్కు, మొదలగు అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. సి విజిల్ ఆప్ అవగాహనకు పోస్టర్లు ప్రదర్శించాలని అన్నారు .పోలింగ్ ఆఫీసర్ల విధులపై కూడా అందరూ అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో అర్. ఒ.లు, హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్ రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్ రావు, ఎం.సి.సి నోడల్ ఆఫీసర్ హరి సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పగడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ భాస్కరరావు



**భువనగిరి ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు కొనుగోలు కేంద్రాల అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన రామన్నపేట మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, గన్నీ బ్యాగుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారులు ధాన్యం నాణ్యత, తేమ శాతంపై వివరించాలని, కేంద్రాలలో టెంట్, మంచినీటి వసతి, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు తప్పకుండా ఉండాలని, సకాలంలో ధాన్యం లారీల ద్వారా మిల్లులకు తరలించాలని, రైతులకు సకాలంలో వారి ఖాతాలలో డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# బీఆర్ఎస్ గెలుపునకు సైనికుల్లా పని చేయాలి...

## -మేనిఫెస్టోను మండలంలోని ప్రతి గడపకు తీసువెళ్లాలి

## -ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్20,ప్రభాతవార్త: ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ మేనిఫెస్టోను మండలంలోని ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి అన్నారు, శుక్రవారం నాడు మండలంలోని పెద్దగట్టు, సంభాపురం, పెద్దగుమ్మడం, చింతలతండా, పావురాలగట్టు, నక్కలపెంట. అజ్మాపురం,మల్లాపురం గ్రామంలోని ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి రమావత్ రవిందర్‌కుమార్ గెలుపు కోసం మండలంలోని ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలని,బీఆర్ఎస్‌పార్టీ మేనిఫెస్టోను మండలంలోని ప్రతి గడప గడపకు తీసుకెళ్లి ఎమ్మెల్యే అభ్యర్ధి రవిందర్‌కుమార్ గెలుపుకోస ం కృషి చేయాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు,నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే పిఏపల్లి మండలంలో ఎమ్మెల్యేకు భారీ మెజార్టిని అందిం చాలని కార్యకర్తలకు సూచించారు,కావున ప్రతి కార్యకర్త,ముఖ్య నాయకు లందరు అహోర్నిశలు పార్టీ కోసం కష్టపడాలని కోరారు, దేవరకొండ ఖిల్లా మీద,పిఏపల్లి మండలంలో గూలాబీ జెండాను మళ్లీ ఎగరవేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మ, కోదండపురం ఆలయకమిటి సభ్యులు ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్,బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, సీనియర్ నాయకులు ముత్యంరావు,పిఏసీఎస్ డైరెక్టర్ తేరా మణిపాల్‌రెడ్డి,మార్కెట్ కమిటి సభ్యులు యర్ర యాదగిరి,బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, అని ్న గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, మండల నాయకులు గోవిందు, బొల్లిగొర్ల కొండల్, రహీమ్, కర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 20:



దేవి నవరాత్రుల ఉత్స వాలలో భాగంగా హాలియాలోని బొడ్రాయి బజార్ నవగణపతి యూత్, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శుక్రవారం శ్రీ మహాసరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈసందర్భంగా స్వయంభూ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీచండీ హోమం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా నవ గణపతి యూత్ అధ్వర్యంలో మందా నరేందర్‌రెడ్డి, నర్సి రెడ్డిల సహకారంతో గురువారం రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా పీసీసీ రాష్ట్ర నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారిని శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయ కులు యడవల్లి నరేందర్‌రెడ్డి, అనుపమరెడ్డి, మేడ వెంకటనర్సింహారెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌గరవు, మన్నెం వెంకటేశ్వర్లు, రావుల వెంకటేశ్వర్లు, మిల్లు రాజు, గురువారెడ్డి, కత్తి వెంకటేశ్వర్‌రెడ్డి, అరుణ, నాగమణి, సౌజన్య, భాగ్యలక్ష్మి, నవగణపతి యూత్ కమిటీ నిర్వాహకులు, ఎస్‌వీఎస్ యూత్ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన యువజన నేతలు

బీబీనగర్, అక్టోబర్ 20 పభాతవార్త



బీబీనగర్ మండలంలోని చిన్నపలుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపిలకు చెందిన యువజనులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అభివృద్ది సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శుక్రవారం మండల రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల నిరంతరం గ్రామాల అభివృద్ది కోసం పాటుపడుతున్నారనడి, రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార ్యక్రమంలో చేరిన వారిలో బానోతు లక్ష్మణ్ నాయక్, వీరు, పాండు, సంతోష్, చినా ్న, బాలాజీ, పాండు, శంకర్, నామ సంతోష్, శ్రీను, సిరి కుమార్, నరసింహా, విజయ్, మహేందర్, రాజకుమార్, రాజులు ఉండగా, కార్యక్రమంలో గ్రామ సర్పంచు బానోతు భాను బుచ్చుల నాయక్, మాజీ ఉప సర్పంచు చందర్ నాయక్, బానోతు సంతోష్ నాయక్, రమేష్ తదితరులున్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

చౌటుప్పల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సి పాలిటీలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి నవరాత్రోత్స వాల్లో భాగంగా శ్రీ దుర్గాదేవి మండపంలో శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. కార ్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, మంచికంటి భాస్కర్‌గుప్తా, కామిశెట్టి చంద్రశేఖర్, ఢిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్, పాలడుగు వెంకన్న, దాచెపల్లి శ్రీనివాస్, రమాదేవి, అమృత, శైలజ, వర్షా, సంధ్య తదితరులున్నారు. అదే విధంగా గాంధీ పార్కులోని దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డా॥శ్వేతా ప్రియాంక-సుధీర్‌లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, బొడిగె అరుణ బాలక్రిష్ణ, గుజ్జుల సురేందర్‌రెడ్డి, గోవిందరాజు, ప్రతాప్‌రెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, ముత్యాల హన్మంతారెడ్డి, నాగరాజు, పరమేష్, గణేష్ తదితరులు పాల్గొని ప్రారంభించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలిః తహసీల్దార్

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 20:



రైతులు తాము పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల తహసీల్దార్ జయశ్రీ అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని రామడుగు, పులిమామిడి, శ్రీనాథపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుత ప్రభుత్వం గ్రేట్-ఏ ధాన్యానికి 2,203, సాధారణ రకం ధాన్యానికి 2,15 రూపాయలు నిర్ణయించింది. రైతులు 17 శాతం వరకు ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కళావతి, ఏవో సరిత, ఏఈవోలు దేవ, అరవింద్, వెలుగు సీసీలు సైదయ్య, మండల సమాఖ్య అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మక్త అనంతారంలో ఎమ్మెల్యే పైళ్ల ఇంటింటి ప్రచారం

బీబీనగర్, అక్టోబర్ 20 పభాతవార్త



బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు నీరాజనం పట్టారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని మూడోసారి సైతం భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పిటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, నియకుతు గాదె నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, మల్లగారి శ్రీనివాస్, సోం రమేష్, జక్కి నగేష్, పసులాది శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటేశం, శేఖర్, రాములు, శ్రీనివాస్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడాలి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం పాటుపడాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ శాఖల ప్రతినిధులతో గ్రామాల వారిగా సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుతో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ భారీ మెజార్టీతో గెలిపించేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, ఢిల్లీ మాదవరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో బీఎస్పీని ఆదరించాలి

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 20:



వచ్చే సాధారణ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని బీఎస్పీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలేపల్లి రాజేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలలో సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామని నియోజకవర్గంలోని 6 మండలాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రకుల పేద ప్రజల పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్తుల ప్రసాద్, రమావత్ రమేష్‌నాయక్‌రాథోడ్, కుక్కముడి ముత్యాలు, బైరాగి విజయ, జిల్లా మధు, కొమ్ము రమేష్, మామిడి నరేందర్, దుబ్బ జ్యోతి, నగేష్‌నాయక్, వలికి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పంపిణీ చేసే వస్తువలను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం-నల్గొండ డివిజన్ వాణిజ్య పనుల జాయింట్ కమిషనర్ రాజాకృష్ణ

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

తెలంగాణ ఎన్నికల విధులలో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లో చేపడుతున్న తనిఖీలో భాగంగా సరైన పత్రాలు లేని, ఎన్నిలలో ఉచితంగా పంచే అవకాశం ఉన్న వస్తువులు గుర్తిచడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం మరియు శుక్రవారంలలో రూ.31,64,243 ల విలువ గల రెడీమెడ్ దుస్తులు మరియు రూ.1,17,930 విలువ గల టాయ్స్‌ని గుర్తించి సీజ్ చేసి సంబంధిత ఎన్నికల అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా నల్గొండ డివిజన్ వాణిజ్య పనుల జాయింట్ కమిషనర్ రాజాకృష్ణ మాట్లాడుతూ..ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌తో సరిహద్దుగా గల ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాణిజ్య పన్నుల శాఖ సిబ్బందిని ఏర్పాటు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలను నిర్వహిచడం జరుగుతుంది అని అన్నారు. సరైన పత్రాలు లేని వస్తువులను తరలించిన, ఎన్నికలకు పంపిణీ చేసే వస్తువులను తరలించిన



వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీలో ఏ సిటీవోలు నషియుద్దీన్, బి శ్రీను వారి సిబ్బంది పాల్గొన్నారు.




# బెల్టు షాపులను బిగిసిన ఉచ్చు

*కోదాడ టౌన్ ప్రభాతవార్త:*

కోదడ పట్టణ వాసులను దీర్ఘకాలికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న బెల్టు షాపులపై ఎక్సైజ్ పోలీసుశాఖలు చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. దుకాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినప్పటికీ పట్టి పట్టనట్లు వ్యవహరించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఎన్నికల అధికారుల ఆదేశాలతో బెల్ట్ షాపులపై చర్యలు ప్రారంభించారు. పట్టణంలో వివిధ బెల్ట్ షాపులపై దాడులు చేసి ఎక్సైజ్ శాఖ 103 బాటిల్లో మద్యాన్ని 90బాటిల్ల బీర్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు 75లీటర్ల సారాను సమారు. 5750 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. బెల్ట్ షాపుల మూసివేతతో అర్ధరాత్రి వరకు సందడిగా కనిపించే పట్టణ శివారు ప్రాంతాలు నేడు బోసిపోతున్నాయి. ప్రధానంగా పట్టనంలో జన నివాసాల నడుమ బెల్ట్ షాపులు నిర్వహించడంతో మహిళలు వృద్దులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారుల ఏనాడు చర్యలు తీసుకోలేదు ఎన్నికల నేపథ్యంలో దుకాణాలను మూసి వేయడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికల అనంతరం కూడా దుకాణాలను మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



పట్టణంలోని వాసవి భవన్‌లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సతీమణి ఇందిరా, కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నాగు బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్టు సభ్యులతో కలసి ప్రారంభించారు. యర్ర వెంకటనారాయణ జ్ఞాప కార్ధం యర్ర భారతమ్మ, కుమారులు యర్ర శ్రీనివాసరావు, జ్యోతి, వశిష్ట, గాయత్రి, ఎర్ర చంద్రశేఖర్, అనూష, విదిజ్ఞా చారుహాసిని పైడిమర్రి నారాయణ రావు, గరిసే శ్రీధర్, యాద సుధాకర్, చల్ల ప్రకాష్ పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లు సీజ్

*అనంతగిరి, ప్రభాతవార్త :*

అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామ శివారులో గల పాలేరు వాగు నందు శుక్రవారం రాత్రి సమయంలో అక్రమంగా దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారంతో స్థానిక ఎస్సై తన సిబ్బందితో వాగులో ఇసుక నింపుతున్న టీఎస్ 29,జెటీఆర్ -6826,టీఎస్-29కే-1053 అనే నెంబర్ గల రెండు ట్రాక్టర్‌లను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

# విద్యార్ధులకు శిక్షణ

*నడిగూడెం అక్టోబర్ 20 ప్రభాతవార్త*

మండలపరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్ధులకు రెగ్యులర్ కోర్సుతోపాటు వృత్తి విద్యా కోర్సుల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాస్ ఎస్‌కె.షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ దసరా సెలవుల్లో రిటైల్ కోర్సులో 10రోజులపాటు 80 గంటల శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరిసర ప్రాంతాల్లో రిటైల్ వ్యాపారంలో శిక్షణ పొందుతారన్నారు. ఈ శిక్షణ వలన విద్యార్ధులకు నైపుణ్యాలు నిజజీవితంలో అనుభవాలతో కూడిన శిక్షణ, భవిష్యత్‌లో స్వయం ఉపాధి అవకాశాలు పొందుటకు కావలసిన నైపుణ్యాలను శిక్షణలో నేర్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ మధు, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరస్వతిదేవిగా భక్తులకు దర్శనం

*నడిగూడెం, అక్టోబర్ 20 ప్రభాతవార్త*



దేవినరాత్రుల్లో భాగంగా దుర్గాదేవి శుక్రవారం సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో దేవినవరాత్రుల వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మహిళలు కుంకుమపూజల్లో పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాలను చేపట్టారు. పలువురు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి పండ్లు,స్వీట్లు, నైవేద్యం సమర్పించారు. తీర్థప్రసాదాల స్వీకరణతో కార్యక్రమాలు ముగిశాయి.

# గవర్నర్‌ను కలిసిన బిజెపి నేతలు

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



ఇటీవలే త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమింపబడిన నల్లు ఇంద్రసేనారెడ్డిని శుక్రవారం వారి ఇంటి వద్ద పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు అభినందనలు తెలిపి వారిన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేలంగి రాజు, కోదాడ నూనె సులోచన, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేలంగి రాజు, కోదాడ అసెంబ్లీ కనీనర్ కనగాల నారాయణ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నల్గొండ, నల్లగొండ పార్లమెంటరీ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నవదుర్గాహోమం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నవదుర్గా హోమ కార్యక్రమాన్ని అర్చకుల పర్యవేక్షణలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.హోమ కార్యక్రమ నిర్వహణలో ప్రతి ఘట్టాన్ని అర్చకులు భక్తులకు వివరిస్తూ హోమ వైషిష్ట్యాన్ని వివరిస్తూ నిర్వహించగా ప్రాంగణమంతా ఆధ్యామిక చింతనతో నిండిపోయింది. హోమం మరియు ప్రత్యేక పూజల అంనంతరం దాతలు చల్లా ధనుంజయ యాదవతి, సతష్‌ల సహకారంలో భక్తులకు అన్నప్రసాద వినియోగం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని స్థుతించారు.

# బిజెపిని గెలిపించాలి

*నడిగూడెం, అక్టోబర్ 20 ప్రభాతవార్త*



జరగబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని అ పార్టీ రాష్ట్ర కార్యవర్గ స:భ్యులు ఒర్సు వేలంగిరాజు అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సిద్దం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రచారాలను ఉధృతం చేయాలన్నారు. ఎంతో మంది బిజెపి పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. వివిధ పార్టీల నుండి వేలంగిరాజు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. అనంతరం పార్టీ కండువాలను కప్పి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సతీష్, నాయకులు కొండయ్యా, లతీఫ్, పరబ్రహ్మాచారి, నాగరాజు, శోభారాణి, మాధవరావు, నాగార్జున, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో 7వ రోజు కొనసాగిన ఆర్యవైశ్య మహిళల బతుకమ్మ పండుగ

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు 7వ రోజైన శుక్రవారం ఆర్యవైశ్య మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఒకచోట బతుకమ్మలను ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆనందంగా పండుగలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేసి, ప్రసాద వితరణ చేశారు.



# రాహూల్‌గాంధీ పర్యటనతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం

## ఎన్నికల వేళ కలసివచ్చిన రాహూల్ బస్సుయాత్ర

మంథని - ప్రభాతవార్త

మరో నెలరోజుల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ అధినేత రాహూల ్గాంధీ బస్సు యాత్ర ద్వార పర్య టించ ్టంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూత ్నోత్సా హం వెల్లివిరిసింది. గురువారం మం థని నియోజకవర్గంలోని కాటారం మండలం, మల ్హార్ మండలం, మంథని మండలం, రామగిరి మండలం, కమాన్‌పూర్ మండలాల్లో రాహూల్‌గాంధీ పర్యటించి ప్రజలతో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించటంతో ఈ ప్రాంతంలోని కాంగ్రెస్‌నాయకుల్లో జోష్ ఏర్పడింది. రాహూల్‌గాంధీ పర్యటనతో గత కొంతకాలంగా మౌనంగా ఉంటన్న అనేక మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాలను పట్టుకుని రాహూల్‌గాంధీ సమావేశాలకు తరలిరావటం పట్ల కాంగ్రెస్ పార్టీ మరింత బలపడింది. కాటారం మండల కేంద్రంలో రాహూల్ గాంధీ నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఊహించిన దానికన్న రెండింతలు ప్రజలు



పాల్గొనటంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో సంతోషం నింపింది. అదేవిధంగా మంథని లో నిర్వహించిన సమావేశంలో సైతం భారీ సంఖ్యలో గ్రామస్థాయి నుండి ప్రజలు కార్యకర్తలు మహిళలు తరలిరావటం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సంతృప్తి వ్యక్తం చేసింది. అదేవిధంగా రామగిరి మండలంలో సైతం ఊహించిన దానికన్న ఎక్కువగా ప్రజలు పాల్గొన్నారు. వీటితో పాటు కాటారం మండలం బస్వాపూర్ నుండి కమాన్‌పూర్ మండలం సబితం వరకు రాహూల్‌గాంధీకి జన నీరాజనాలు పట్టడటంతో కాంగ్రెస్ కార్యకర్తలకు నూతన ఉత్స హాం నింపింది. రాహూల్‌గాంధీ పర్యటనతో ఒక్కసారిగా మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్కరర్తలు ఒక్కతాటిపైకి రావటంతో పాటు ఇదే స్పూర్తితో కాం గ్రెస్ నాయకులు పోలింగ్ వరకు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రచారాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని క్యాడర్‌కు పార్టీ నాయకత్వం సూచించింది. ఏది ఏమైన రాహూల్‌గాంధీ పర్యటనతో కాంగ్రెస్ నాయకుల్లో గెలుపుపైన మరింత నమ్మకం కుదిరినట్లయిందని వారు భావిస్తున్నారు.

# ఐటిఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చండూరు,20అక్టోబర్,ప్రభాతవార్త :



చండూరు మున్సిపల్ కేంద్రంనందు సత్య ఐటిఐలో విద్యను అభ్యసించి వివిద హోదాలలో ఉద్యోగాలు సాధించి స్థిరపడిన 1997సంవత్సరం, అనంతరం బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కళాశాలలో చదివి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ జి.చంద్రశేఖర్ అభినందించి సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ఉప్పు శంకర్ మాట్లాడుతూ ఐటిఐ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని, అంతేకాకుండా కళాశాలకు విచ్చేసి తమకు మంచి విద్యాబోధన చేసి స్థిరపడేలా చేసిన అధ్యాపకులను గుర్తు చేసుకోవడం సంతోకరమైన విషయం అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాటి విద్యార్థులు మాట్లాడుతూ గతంలో ఐటిఐ అంటేనే చులకనగా చూసేవారని, ఐటిఐ చేసిన మేము నేడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించామని, అందుకు కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో పి.మహేష్, వి.మల్లేష్, విజయ్, తీగల వెంకటేశ్వర్లు, క్రాంతి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పట్ల ఆర్టీసి అధికారుల దౌర్జన్యం సరికాదు

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గణేష్

మంథని రూరల్ - ప్రభాతవార్త

దళితుల పట్ల ఆర్టీసీ ఆధికారులు దౌర్జన్యం చేసి వారి భూముల్లో హద్దులు పెట్టడం సరికాదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ అన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ డిపో వద్ద దళితులు చేస్తున్న శాంతియుత న్యాయ పోరాటానికి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆమట్లాడుతూ ఎన్నో ఎండ్లుగా దళితులు భూములు కొనుక్కొని ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని కాగా ఆర్టీసీ అధికారులు ఈ స్థలం ఆర్టీసీది అని దళితులను బెదిరిస్తూ దళితుల ఇండ్లముందు ప్రహారిగోడ ఏర్పాటు చేయటానికి అధికారులు ప్రయత్నించటం సరికాదన్నారు. గతంలో గ్రామపంచాయితీ అధికారులు ఇచ్చిన అనుమతుల ప్రకారమే ఇక్కడ దళితులు ఇండ్లు నిర్మించుకున్నారని



ఇక్కడ అర్టీసీ అధికారులు ఇండ్ల చుట్టు గోడ నిర్మిస్తే దళితులు ఇండ్లనుండి బయటకు ఏవిధంగా వస్తారని ఆయన అన్నారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు పునరాలోచన చేసిప్రహారి గోడ నిర్మాణాన్ని విరమించుకొని దళితులకు న్యాయం చేయాలని కోరారు.

# శ్రీ చైతన్య జూనియర్ కళాశాల స్వాగత వేడుకలు

భువనగిరి ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు వైఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చైర్మన్ గడ్డం శ్రీనివాస్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మన్ బచ్చు రాజేశ్వర్, డైరెక్టర్స్ కొండల్ రెడ్డి, శ్రీధర్, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ ముఖ్యఅతిధిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద్భంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మీ బంగారు భవిష్యత్తుకు మా కళాశల మంచి వేదిక అని అన్నారు. తదనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ ర్యాంకులతో పాటు ఎంసెట్‌లో కూడా మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.మల్లేష్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తామని చెప్పారు. వాత్సల్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదవాలని, మీ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని, తద్వారా మీ యొక్క లకను సహకారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సంతోష్, పరుశురాం, మురళి, మహేందర్, సదానంద్, శ్రావణి, ప్రియాంక, దీపిక, అంజయ్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆటపాటలతో సంస్కృత కార్యక్రమాలతో నిర్వహించారు.

# కాంగ్రెస్‌పార్టీ బిసిలపైన కపటప్రేమ చూపుతుంది

## - రాహూల్‌గాంధీ ప్రసంగానికి స్పందన కరువు -

## బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీకి బిసిల పైన కపట ప్రేమ చూపుతుందని వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలేరని జడ్పీచైర్మన్ బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నేడు బిసి జపం చేస్తుందని బిసిలకు కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేకుండా పోయిందన్నారు. పొన్నాల లక్ష్మయ్యను ఏవిదంగా దూరం చేసిందో తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు బిసి గణన చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలను ఎదగనీయకుండా చూస్తుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో బిసి గణన చేయాలని తీర్మాణం చేసి కేంద్రానికి పంపించిన విషయాని ్న ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీబిసిలు 80శాతం ఉన్నారని కెసిఆర్ ప్రకటించారని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిలను అబివృద్ధి చేయకుండా అడు ్డకుంటున్నారని ఆయన అన్నారు. బిసిల గురించి రాహూల్‌గాంధీ మాట్లాడటం ఎన్నికల కుయుక్తి అన్నారు. రాహూల్‌గాంధీకి మహానీయులకు గౌరవం ఇచ్చే అలవాటు లేదన్నారు. మంథనికి నాలుగు పర్యాయాలు



ఎమ్మెల్యేగా ఉన్న పివి నరసింహారావు గురించి రాహూల్‌గాంధీ మాట్లాడకపోవటం విచారకరమన్నారు. నేడు దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లటానికి కారణం పివినరసింహారావు ఆనాడు చేసిన సంస్కరణలే అన్నారు. కర్నాటక నుండి అక్రమంగా తీసుకవచ్చిన డబ్బులతో కాంగ్రెస్ పార్టీ ఇక్కడ పంచుతుందన్నారు. బిసి ఎస్సీలను వాడుకుని అక్రమంగా ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నారని అయన అన్నారు. బిసిలపైన చూపుతున్న కపట ప్రేమను అందరు గమణించాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్, సెగ్గెం రాజేష్, జంజర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పర్యటన వల్ల ఓడిపోయే కాంగ్రెస్‌కు ఒరిగేది ఏమి లేదు

## -బీఆర్ఎస్‌వీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు

రాజాపేట ప్రభాతవార్త:

ఎన్నికల వేళ రాహుల్ గాంధీ తెలంగాణ పర్యాటక యాత్రల లాగా ఉందే తప్ప ఎక్కడ కూగా కాంగ్రెస్ గెలిచే స్థితిలో లేదని తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్‌వీ ఉపాధ్యక్షుడు తుంగ బాలు చమత్కరించారు. శుక్రవారం ఆయన రాజాపేట విలేకరులతో మాట్లాడుతూ.. పదే పదే తెలంగాణ ఇచ్చాము అని చెప్పుకొనే కానంరగెస్ పార్టీకి తెలంగాణలో పది సీట్లు రావు గుర్తు పెట్టుకొండి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏ పార్టీ ఇవ్వలేదని, అది ముక్కోటి తెలంగాణ ప్రజల హక్కు అని తుంగ బాలు ఉటంకించారు. కాంగ్రెస్ ఉత్త మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు ఓటు వేసి స్థితిలో లేరని, కర్రు కాల్చి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వాత పెట్టడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అర శతాబ్దపు తెలంగాణ ఆకాంక్షను కేసీఆర్ పద్నాలుగు సంవత్సరాల పోరాటం తర్వాతే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, దశాబ్దములోనే శతాబ్దపు అభివృద్ధికి కేసీఆర్ పాలనలో తెలంగాణ నోచుకుందని తుంగ బాలు గుర్తు చేశాడు. తెలుగు రాని రాహుల్, తెలివి లేని రేవంత్ రెడ్డి తెలంగాణకు అక్కరకు రారు అని ఘాటుగా విమ ర్శించారు. తెలంగాణ జలాన్ని, జనాన్ని అర్థం చేసుకుంది ఒక్క కేసీఆర్ మాత్ర మేనని, అందుకే ముచ్చటగా మూడోసారి తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ కారు గుర్తుకు పట్టం కట్టనుందని పేర్కొన్నారు.



# కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మడంలేదు

### ఇబ్బందులు తట్టుకోలేక పార్టీని వీడుతున్నారు

### రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే...

### మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

*రామన్నపేట, అక్టోబరు20 ప్రభాతవార్త*

కే.సీ.ఆర్ గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మళ్ళీ రాజకీయ లబ్ధికోసం ఆయన ఇస్తున్న హామీలను ప్రజలెవ్వరూ విశ్వసించడంలేదని నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. స్దానిక జె.పి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆరెస్ పార్టీ నుండి భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. మండలంలోని వెల్లంకి ఎం.పి.టీ.సి-2 తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, రామన్నపేట పట్టణ బిఆరెస్ మాజీ అద్యక్షులు రామిని రమేష్, పల్లివాడ గ్రామ సర్పంచి కడమంచి సంధ్యాస్వామి, వెల్లంకి గ్రామశాఖ అద్యక్షులు ఎడ్ల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచి నకిరెకంటి స్వప్నరవీందర్, నాయకులు తూటి మురళి, బొడ్డు శంకరయ్యలతో పాటు సుమారు 300మంది కార్యకర్తలు నాయకులు బిఆరెస్ పార్టీని వీడి కాంగ్రేస్ పార్టీలో చేరారు. అలాగే మండలంలోని సర్నేనిగూడెం బిఆరెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు నర్ర నరసింహ, 10వ వార్డుసభ్యులు రూపని మల్లయ్యలతో పాటు 150మంది నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఆయన పార్టీ



కండువాలను కప్పి కాంగ్రేస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి పాలకులతో ఇబ్బందులు తాళలేకనే మండలంలోని ప్రజాప్రతినిధులు బిఆరెస్ పార్టీని వీడి కాంగ్రేస్‌లోకి వస్తున్నారని, ఎప్పుడు అదికార పార్టీ నేతల కాలం ముగుస్తుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వారి ఇబ్బందులను తొలగించడానికి కాంగ్రేస్ పార్టీ వారికి అండగా ఉంటుందని, సోనియమ్మ ప్రకటించిన 6గ్యారెంటీలు ప్రజలకు చేరేవయ్యాయని వాటిని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఆకవరపు మదుబాబు, జినుకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, జెల్లా వెంకటేశం, మిర్యాల మల్లేశం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

*నేరేడుగుమ్మ 20 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుంచి సైనికులా పనిచేయాలని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడుగుమ్మ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల వారు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎవరు నమ్మవద్దని వాటిని వెంటనే తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. దేవరకొండ ఖిలాపై మరోసారి గులాబీ జెండా ఎగరబోతుందని అన్నారు. సిఎం కెసిఆర్ నిరుపేదలకు కావాల్సిన వాటిని సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తుండడంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటున్నారని అన్నారు. రైతు సంక్షేమమే కెసిఆర్ ధ్యేయమని వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర



ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోతో ప్రజల హృదయాలు ఆనందంతో పొంగుతుంటే ప్రతిపక్షాల గుండెలు జారి పోయాయని ఆయన తెలిపారు. కెసిఆర్ ప్రతి ఇంటికి ధీమా సౌభాగ్య లక్ష్మి వంటి పథకాలను మహిళల కోసం తెచ్చిన మహిళ పక్షపాతి కెసిఆర్ అని ఆయన అన్నారు. ప్రతి నెల మహిళకు రూ.3000 ఇవ్వాలని సౌభాగ్య లక్ష్మి పథకం తేనున్నారని అన్నారు. 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ని పేదలకు అందించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారని ఆయన గుర్తు చేశారు. ఆసరా పెన్షన్ 5 వేలకు పెంచడం, వికలాంగులకు 6000, రైతు బంధు 16 వేలకు పెంచుతూ మెనిఫెస్టో పొందు పరిచారని ఆయన అన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగకుంటే ఢిల్లీలో అవార్డులు ఎందుకు ఇచ్చారని ఆయన అన్నారు. పార్లమెంట్ సాక్షిగా ప్రధానమంత్రి ఢిల్లీలో ప్రభుత్వాన్ని మెచ్చుకొని రాజకీయం కోసం గల్లీలో తిట్టడం ఎందుకని ఆయన అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం దాన్ని ప్రజలకు పంచడం కెసిఆర్ మనస్తత్వం అని అన్నారు. ఈ సమావేశంలో నేరేడుగుమ్మ ఎంపిపి పద్మ హనుమ నాయక్, జడ్పిటిసి బాలునాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తిరుపతయ్య, రవిందర్, బాలు, కొండల్‌రెడ్డి, శంకర్‌నాయక్, కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండల అఖిల భారత యాదవ సంఘం కమిటీ ఎన్నిక

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలోని అఖిల భారత యాదవ సభ మండల కమిటీ ఏర్పాటు కోసం రాజాపేట మండలం అన్ని గ్రామాల యాదవులు శుక్రవారం సమావేశం హాజరయ్యారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిధులుగా అఖిలభారత యాదవ సభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా కోశాధికారి గుర్రాల తిరుమలేష్ యాదవ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర సతీష్ యాదవ్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ యాదవ్, ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు పేరబోయిన సోమేశ్ యాదవ్, యాదగిరిగుట్ట అధ్యక్షుడు పసుల బాలయ్య, పిఎసిసి డైరెక్టర్ నరసింహ యాదవ్ హాజరైయ్యారు. అదేవిధంగా రాజాపేట మండలం అఖిలభారత యాదవ సభ అధ్యక్షులుగా గుంటి కరుణాకర్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిగుర్ల లింగం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల నరేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా రాజబోయిన మహేష్ యాదవ్, ఆకుల శ్రీశైలం యాదవ్, ఏషాబోయిన ఐలయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా దేవనపల్లి రాజు యాదవ్, కోశాధికారిగా మార్గ శివకుమార్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా దోమల బాల పోశయ్య యాదవ్, యువజన విభాగం అధ్యక్షులుగా మేడబోయిన శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పయ్యావుల వీరేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా గుంటి నరేష్ యాదవ్, బర్మ యాదవ్, దోమల శ్రీశైలం యాదవ్, కోశాధికారిగా చిగుర్ల ప్రదీప్ యాదవ్, సహాయ కార్యదర్శిగా గుంటి బాలు యాదవ్, అన్ని గ్రామాల కుల పెద్దలు, సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు. గుర్రాల రాములు యాదవ్, బాల నర్సి యాదవ్, కర్ణాకర్ యాదవ్, నవీన్ యాదవ్‌లను ఎన్నుకున్నారు.



## అరాచక ప్రభుత్వాన్ని తరిమికొట్టండి

-రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

-మండలంలో గడప గడపకు ప్రచారంలో ఉత్తం పద్మావతి

*అనంతగిరి ప్రభాతవార్త:*



గడిచిన తొమ్మిదిన్నర ఏండ్లలో అవినీతి, కుటుంబ అరాచక పాలన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొనసాగించారని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి రెడ్డి అన్నారు. మండలంలోని పాలారం, పాలారం తండా, చనుపల్లి, త్రిపురవరం, సింగవరంలలో జరిగిన గడప గడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమంలో ఉత్తం పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500, గ్యాస్ సిలిండర్ రూ.500లకే ఇస్తున్నట్లు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు తదితర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే మెనిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముసుకు శ్రీనివాసరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, గద్దె రామారావు, బంటు వేణు, పగిడి ఉపేందర్, చుండూరి మురళి, చుండూరి సాంబశివరావు, ఆకారపు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట పట్టణంలో యూనియన్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.గీతారెడ్డి చేతుల మీదుగా బ్యాంక్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు, రీజినల్ హెడ్ సత్యం, పలుగుల్ల మరి, బ్రాంచ్ మేనేజర్ ఎం.నాగరాజు, అసిస్టెంట్ మేనేజర్ సత్తయ్య, క్యాషియర్ సురేష్, ఇంద్రజ, సురేష్, బ్యాంకు సిబ్బంది, కస్టమర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద కందుకూరు గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో శుక్రవారం పెద్ద కందుకూర్ బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించి, కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సీసా రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, మచ్చ ముత్యాలు, కందుల మల్లేష్, వేముల సత్యనారాయణ, గుండ్లపల్లి శంకర్, గుల్లపల్లి కృష్ణ, సీసా నరసింహులు, గుర్రం మహేందర్, సీసా వేణు, పత్తి శేఖర్, జుట్టు కృష్ణ, గుర్రం ఎల్లయ్య, గణేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**చిట్యాల, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాల పట్టణం లోని శ్రీ కనకదుర్గా ఆలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొబ్బల రాంరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయ కులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి సభ్యులు శేపూరి యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం, పార్టీ చిట్యాల పట్టణ మండల పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,



గుడిపాటి లక్ష్మినరసింహా, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దుల పురికృష్ణ, ఇబ్రహీం, నాయకులు ఆవుల యాదయ్య, గార్లపాటి శేఖర్, బట్టు ఐలేష్, పాల శివ, పొట్లపల్లి రవి, రెమడాల లింగస్వామి, జడల పూలమ్మ, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, దూదిగామ అశోక్, కొసనం అశోక్ పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**కొండమల్లేపల్లి 20 ప్రభాతవార్త** చేన్నరం ఎంపిటిసి పరిధిలోని గుర్రపు తండా గ్రామపంచాయతీ పరిధిలోని దర్గా, పన్ని తండాలలో బాలునాయక్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచార కార్యక్రమం కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు గుర్రపు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ సేవా నాయక్ ఆధ్వర్యంలో నేడు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కసార్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవానాయక్ మాట్లాడుతూ తండాలలో నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్రపు తండా గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇళ్లు ఇవ్వలేదని రానున్న ఎన్నికల్లో ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణానికి సహాయం చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలే వారిని ఓడిస్తాయని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ



ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, సురేష్, శివ, కుమార్, చందు, మహేష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కి బై...బై...
## హస్తంకి హాయ్... హాయ్...

**కేతేపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**



నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి గ్రామ సర్పంచ్ జటంగి ముత్తమ్మ, మట్టి సునీత సల్మాన్ మాజీ ఎంపిటిసి, ముత్తమ్మ 1వవార్డు సభ్యులు ఆరోగ్యమ్మ రెండో వార్డు సభ్యులు, ఆకవరం వీరాచారి ఏడవ వార్డు సభ్యులు ముదిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎర్రబోయిన సతీష్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బీరం జాన్‌రెడ్డి టిఆర్ఎస్ నాయకులు మాదాసు పర్సయ్యగౌడ్, పెద్దగౌడ్, రామచంద్రయ్య రిటైర్డ్ ఏఎస్ఐ, మారగోని మల్లయ్య, ఎస్ఎంపి చైర్మన్ బండమీద రవి టిఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకులు మరియు టిఆర్ఎస్ బిజెపికి చెందిన 100 మంది కార్యకర్తలు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు.

# శాకాజిపురం గ్రామ ప్రజలను కలిసిన పాశం గోపాల్‌రెడ్డి

**గుర్రంపోడ్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



మండల పరిధిలో గల శాకాజిపురం గ్రామంలోని పలువురు బిజెపి కార్యకర్తలను కలిసి పార్టీ అభివృద్ధికై చేయవలసిన కార్యక్రమాల గురించి తెలియపరిచారు. ఈ సందర్భంగా పాశం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలకు మరియు గ్రామ ప్రజలకైన ఎలాంటి సహాయం చేయడానికి ముందు ఉంటానని ధైర్యాన్ని చెప్పారు. రానున్న ఎలక్షన్‌లో గ్రామ ప్రజలు బిజెపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లోజు నాగార్జునచారి, అందుగుల సైదులు, మేకల వెంకన్న ముదిరాజ్, బొడ్డుపల్లి సత్యనారాయణ, వెంకటాపురం శ్రీను, ఉప్పల మల్లికార్జున్, సిలువేరు లింగయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గెలుపు మాదే ఆరు అసెంబ్లీలో విజయం సాధిస్తాం

### కంకణాల శ్రీధర్‌రెడ్డి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు

**నాగార్జునసాగర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ నల్లగొండ జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలలో కైవసం చేసుకొని విజయడంకా మోగించనుందని నల్లగొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ



ఈఎన్ని కలల్లో బిజెపి పార్టీకి అన్ని వర్గాల ప్రజల నుండి మద్దతు లభి స్తుందని అన్నారు. నరేంద్రమోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నామని స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్ల సదుపాయం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ మద్యం ద్వారా పేద ప్రజలకు జేబులకు చిల్లులు పెడుతుందన్నారు.

# యువతలో క్రీడాస్ఫూర్తి పెరుగుదలకు ప్రోత్సాహం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త** గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు వారికి క్రికెట్ కిట్టును అందజేసి వారిలో ఉత్సాహం పెంచారు గ్రామ ఉపసర్పంచ్.మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి,మేడి శ్రీనివాస్‌లు గ్రామంలోని గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతున్న యువకులకు క్రికెట్ కిట్టును అందించడంతో పాటు వారితో కలిసి కాసేపు క్రికెట్ ఆడి ఉత్సాహాన్ని పెంచారు.కార్యక్రమంలో ఇల్లెందుల కిట్టు, నంద్యాల మాధవ్, సూర అశోక్, ఇల్లెందుల నవీన్, ఏనుగుల చంద్రశేఖర్, సిరిపంగి మహేందర్, మేడి నవీన్,తోటకూరి స్వామి, మేడి ప్రసాద్, కిరణ్, దండు రాజేశ్, గ్రామ యువత పాల్గొన్నారు.



# ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

**కొండమల్లేపల్లి 20 ప్రభాతవార్త**



దసరా నవరాత్రి ఉత్సవాలను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవిమాత ఆలయంలో, పాత ఊరిలో, నల్గొండ రోడ్డులో శుక్రవారం వాసవిమాత భక్తులకు సరస్వతి దేవి అవ తారంలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. లలిత, విష్ణు సహస్రనామాలు, కుంకుమ, సరస్వతి దేవి పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా ధనుంజయ, కామిశెట్టి పాండరయ్య, రాచమళ్ల నర్సింహా, శ్రీనివాస్, బోడ కుమార్, కృష్ణ, ఆలయ పూజారి నాగార్జున శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద అన్నదానం

**బీబీనగర్, అక్టోబర్ 20 పభాతవార్త** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీబీనగర్ మండలంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద శుక్రవారం సరస్వతి దేవి ఆలంలకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీబీనగర్‌కు చెందిన సనాది భాస్క్ర కుమారుడు సనాది నవీన్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ యువజన సంఘాల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**గుర్రంపోడ్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మండలంలోని ములకలపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తగుళ్ళ సర్వయ్య యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, కాటేపల్లి రాధాకృష్ణ పంతులు, బొమ్ము శ్రీనివాస్ యాదవ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే నా లక్ష్యం : ఎమ్మెల్యే సైదిరెడ్డి



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ అభివృద్ధి కోసమే నా తపన, ప్రజా సంక్షేమమే లక్ష్యమని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గర నుంచి హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభి వృద్ధిలోకి తీసుకు రావడం కోసం పని చేస్తూ కుటుంబానికి కూడా సమయం కేటాయించలేని ఎమ్మెల్యేగా బాధ్యతను నిర్వహిస్తున్నానని అన్నారు. సిఎం కెసిఆర్. మంత్రి కెటిఆర్, జగదీష్‌రెడ్డిల సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రహదారులు సక్రమంగా లేని అనేక గ్రామాలకు బిటి రోడ్లు నిర్మించిన ఘనత తనదేనన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. జర్నలిస్ట్‌లకు రూ.15 లక్షల బీమా సౌకర్యం కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌దన్నారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపు వెయ్యి మంది పేదలకు సింగిల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. పట్టణంలో రూ.6 కోట్లతో బైపాస్ రహదారి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 9వేల మంది పేదలకు నియోజకవర్గంలో సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించానన్నారు. హుజూర్‌నగర్‌లోని ప్రధాన రహదారి, సమీకృత మార్కెట్ నిర్మాణం విషయంలో కొంత మంది అభివృద్ధిని అడ్డుకోవడం కోసం కోర్టు కేసులు వేసి పనులు అడ్డుకున్నారని విమర్శించారు. సిఎం కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేలు, తెల్లరేషన్‌కార్డు దారులకు రూ.15 లక్షల ఆరోగ్యబీమా, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ అందజేత, రేషన్ కార్డుల ద్వారా పేదలందరికి సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు కోసం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి సంక్షేమ ఫలాలు పొందాలని కోరారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలోని కొందరు స్వలాభం కోసం పైరవీలకు, అక్రమ మార్గాలకు మద్దతు ఇవ్వలేదని పార్టీని వీడి వెళుతున్నారని విమర్శించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నిండిపోయిన పడవలాంటిదని, అందులో కొందరు స్వార్థపరులు వెళ్లినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. పార్టీకి నియోజకవర్గంలో 120 మంది సర్పంచ్‌లు, 60 మంది ఎంపిటిసిలు 15 మంది సొసైటి చైర్మన్లు, మెజార్టీ జడ్‌పిటిసిలు, వార్డు మెంబర్లు పార్టీకి విధేయులుగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, అమర్‌నాథ్‌రెడ్డి, కెఎల్‌ఎన్.రెడ్డి, అమర్‌గౌడ్ తదితరులున్నారు.

# దుర్గమాతను దర్శించుకున్న జానారెడ్డి



**పెద్దవూర, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** మండలంలోని పర్వేదుల గ్రామంలో దేవినవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కొలువైన దుర్గమాత అమ్మవారిని శుక్రవారం మాజీ సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కుందూరు రఘువీర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి, మాజీ జడ్పీవైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌నాయక్, గడ్డం సాగర్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, శ్రీరాములు, దండ రంగారెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏకాప పనిచేయని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలి

**-కాంగ్రెస్ చేసిన పనులు చూపిస్తే ముక్కు నేలకు రాస్తా**

**-ఐదువేల కోట్ల రూపాయల పని చేసిన ఘనత బిఆర్ఎస్‌దే**

**-డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**రాజాపేట ప్రభాతవార్త:** ఐదు సంవత్సరాల కాలంలో ఆలేరు నియోజకవర్గంలో రూ.5వేలకోట్లు అభివృద్ధి పనులు జరిగాయని, ఏకాన పని చేయని కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగితే నైతిక్ హక్కు లేదని, పనులు చేసినట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని డిసిసిబి చైర్మన్, టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపేట మండలం బసంతాపురం, పారుపల్లి, బూరుగుపల్లి, నమిల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గర్తుకు ఓటు వేయాలని కోరిన సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఓటర్లు అసెంబ్లీకి కారు గుర్తులకు పార్లమెంటుకు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపంచగా కాంగ్రెస్‌తో ప్రజలకు జరిగిన న్యాయం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ తరపున ఓటుకు న్యాయం జరగగా, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వృధా అయిపోయిందని ప్రజలు భావిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌కు ఈసారి ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లేనని ప్రజలు భావిస్తున్నట్లు మహేందర్ రెడ్డి చెప్పారు. ప్రతి ఇంటికి ఏదో ఒక ప్రభుత్వ పథకం చేరిందని ఆయన గుర్తు చేశారు. ప్రజలు చెయ్యి గుర్తుకు ఓటు వేస్తే భస్మాసుర హస్తంగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాత అతి కీలక పదవి అయిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాలేజ్ సమలతకు అప్పగిస్తే కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేయడం ఎంతవరకు న్యాయమని కనీసం వార్డు సభ్యురాలుగా గెలవని ఆమెకు పార్టీలో గౌరవించడం తప్ప అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలు డప్పు చప్పుళ్ల కోలాట భజనలతో గ్రామాలలో స్వాగతం పలికారు. నినాదాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, సక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, రాజపేట మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎర్ర గోకుల జస్వంత్, సోషల్ మీడియా కన్వీనర్ సురేష్, ఎర్రగోకుల రాజు, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, ఆర్కాల గాల్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బోల్ల రాఘవరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, యువజన విభాగం మండల శాఖ, అధ్యక్షులు మొలుగు సోమలింగం, పారుపల్లి, బూరుగుపల్లి, బసంతాపురం, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదే

**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు**

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 20 ప్రభాతవార్త :** గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఅర్ ప్రభుత్వానిదేనని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండలంలోని ఉల్సాయిపాలెం, బంగారిగడ్డతండా, తాడిచెట్టుతండా, ఇందిరానగర్, గాంధీనగర్, గోన్యతండా, బంజారతండా తదితర గ్రామాల్లో ప్రగతి యాత్ర నిర్వహించారు. గిరిజనతండాల ప్రజలు, మహిళలు తండోపతండాలుగా తరలివచ్చి అపూర్వకంగా స్వాగతించారు. గిరిజన మహిళలు సంప్రదాయంగా నృత్య ప్రదర్శనలు చేసి అలరింపజేశారు. పలువురు శాలువాలు, పూలదండలతో అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచార యాత్రనుద్దేశించి బిఅర్ఎస్ ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలలోని ప్రతితండా, ప్రతి గ్రామ ప్రజలతో తనకు సుదీర్ఘకాలం అనుబంధం ఉందన్నారు. గ్రామాలు, తండాలు అభివృద్ధిపై సుధీర్ఘకాలం ప్రత్యేక దృష్టి సారించానని, అందులో భాగంగానే రోడ్లు, విద్యుత్, సాగునీరు,తాగునీరు సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. తేలాండ్ భూములు కలిగిన ఈ ప్రాంతానికే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్, జడ్‌పిటిసి కుర్రా సేవ్యానాయక్, వైస్‌ఎంపిపి కూరాకుల మల్లేశ్వరి, గోపినాథ్, మాజీ ఎంపిపి కురాకుల మంగమ్మ, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చినరామయ్య, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, ఎఎంసి మాజీ డైరెక్టర్ పోలు నాగార్జున, బిఅర్ఎస్ సీనియర్ నాయకులు సూర్యానాయక్, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,గ్రామదశాఖ అధ్యక్షులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే నెల 30 జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

**రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**భారీ మెజార్టీ లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలి**

**దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్**

**కొండమల్లేపల్లి 20 ప్రభాతవార్త :** వచ్చే నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని సాయికృప ఫంక్షన్‌హాల్లో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి బిఆర్ఎస్ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. గత తొమ్మిది సంవత్సరాల్లో దేవరకొండ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరాటంకంగా కొనసాగుతున్న సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు మరోసారి పట్టం కడతాయని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలని కోరారు. కనీసం 50 వేల మెజార్టీ తగ్గకుండా విజయం నమోదు చేస్తామని అన్నారు. గులాబీ జెండా రాష్ట్ర ప్రజలకు శ్రీరామ రక్ష అని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ రాజకీయ వ్యూహాలను అర్థం చేసుకోలేక కాంగ్రెస్, బిజెపి నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు డిపాజిట్టు కోల్పోవడం ఖాయమని ఆరోపించారు. ఆసరా పెన్షన్లు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, దళిత బంధు వంటి పథకాలు ఇతర రాష్ట్రాల నేతలను సైతం ప్రభావతం చేశాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, మారం రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆరాధ్యఫౌండేషన్‌ను రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదు

-పేద కుటుంబాల అభివృద్ధే లక్ష్యంగా కమిటీలు పనిచేయాలి
-ఫౌండేషన్ చైర్మన్ వాణిశ్రీకాంత్‌రాజ్
-ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా, మండల కమిటీ నియామకం



మోత్కూరు, ప్రభాతవార్త :
ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు సైనికుల్లా పనిచేయాలని, పేద కుటుంబాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని, ఫౌండేషన్‌కు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని, ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకు మద్దతు ఇవ్వమని తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మోత్కూరు మండలం వై.జె.ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఆరాధ్య ఫౌండేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూరు మండల కమిటీ నియామకానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన జిల్లా, మండల కమిటీ సభ్యులు వివరాలను వెల్లడించారు. ఆరాధ్యఫౌండేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా గనగాని నరసింహా, గౌరవాధ్యక్షుడుగా దబ్బేటి సోంబాబు, ఉపాధ్యక్షులుగా రాచకొండ సత్తయ్య, రాజాపేట శోభన్, ప్రధాన కార్యదర్శిగా బాల్నేరాజు, కార్యదర్శిగా చిత్తలూరు సుధాకర్, సహాయ కార్యదర్శిగా ఒర్సు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుంగపట్ల యాకయ్య, అధికార ప్రతినిధిగా సుధగాని పాండు, కోశాధికారిగా అన్నెపర్తి వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా సూరారం నరసింహాతో పాటు మరో 10 మందిని జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కురుమేటి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా చిలుక రాములు, గౌరవ అధ్యక్షుడిగా లెంకల భిక్షపతి ఉపాధ్యక్షులుగా కొల్లుసైదులు సూరారం నరసింహా కార్యదర్శిగా మెడబోయిన యాదగిరి, సహాయ కార్యదర్శిగా అజయ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకుల మహేష్, అధికార ప్రతినిధిగా గుండు వెంకటనర్సు, కోశాధికారిగా ఎం.వాసు, సోషల్ మీడయా కన్వీనర్‌గా గుంటి సతీష్‌తో పాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణ

భువనగిరి ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ నాయకుడు యువజన సంఘాల రాష్ట్ర నాయకులు భువనగిరి నియోజకవరగ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి శుక్రవారం తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భువనగిరి ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి దగ్గర ఉండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామారావు మాట్లాడుతూ..జిట్టా బాలకృష్ణ రెడ్డి తిరిగి ఇంటికి చేరుకున్నట్లుగా ఉందంటూ చమత్కరించారు. ఉద్యమకారులంతా తిరిగి పార్టీలో చేరుతుండడం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారంతా టిఆర్ఎస్‌లో చేరాలని కేటిఆర్ పిలుపునిచ్చారు. అందరం కష్టపడి సాధించిన తెలంగాణను కాపాడుకుందాం అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన పార్టీలు నాయకులు ఉద్యమకారులను అమరులుగా చేసిన వారి ఈ రోజున తెలంగాణ సాధకుడైన సీఎం కేసిఆర్‌ను గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్దకు రావాలంటూ సవాల్ చేస్తున్న తీరు చూసి నవ్వాలో ఏడువాలు అర్థం కావడం లేదన్నారు. మరోసారి తెలంగాణ అస్తిత్వం మీద దాడి జరుగుతుందని ఎన్నికల సమయంలో కలిసి పనిచేసి పార్టీని కాపాడుకుందామని కేటిఆర్ పిలుపునిచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

-ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి

మోటకొండూరు ప్రభాతవార్త:
అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, గ్రామంలో అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల



అంజిరెడ్డి, ఎండి.బురన్, సుధీర్, ఎగ్గిడి కృష్ణ, జీవిలికపల్లి వెంకటేష్, మల్లేష్ మిత్ర, నర్సింగ్ యాదవ్, సంజీవరెడ్డి, బోట్ల నరసింహ, బుగ్గ బాల రాజు, నాగమణి మోహన్ గౌడ్, ప్రశాంత్, బుగ్గ నాగరాజు, నకర్తి ఉప్పలయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాగిబావి గ్రామం నుండి బీఆర్ఎస్‌కు అత్యధిక మెజార్టీ ఇవ్వాలి

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూర్ మండలం పనకబండ రాగిబావి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, పసునూరి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామ శాఖ మీటింగ్‌లో మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ మాట్లాడుతూ.. వచ్చేనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌కి పనకబండ రాగి బావి గ్రామం నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన దాన్ని మన రెండు గ్రామాల్లో బూతు లెవెల్ ఇన్చార్జులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి డోర్ టు డోర్ తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, మాజీ ఎంపీటీసీ పానుగళ్ల విష్ణుమూర్తి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, రాంపాక నాగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు, మాజీ సర్పంచ్ బత్తిని హనుమంతు, పొన్నెబోయిన నర్సయ్య, బీఆర్ఎస్వీ మండల కార్యదర్శి, గ్రామ శాఖ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నెబోయిన మచ్చగిరి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్, పైళ్ల బుచ్చయ్య, ఎన్నం మధుసూదన్‌రెడ్డి, పసునూరి సోమిరెడ్డి, పైళ్ల రమేష్, బత్తిని గోపాల్, పొన్నెబోయిన అంజయ్య, లోతుకుంట నాగార్జున, ఓర్సు ఇద్దయా వలందాస్, సత్తయ్య, బత్తిని అంజయ్య, గురజాల నాగేష్, గంధమాల కిష్టయ్య, బత్తిని మురళి, కక్కిరేణి వెంకటేష్, ఓర్సు శీను, పొన్నెబోయిన సత్తయ్య, పొన్నెబోయిన నరసయ్య, లోతుకుంట డేగయా, బోటిక నరసింహ, లోతుకుంట లచ్చయ్య, ఓర్సు నరేష్, బట్టు రాజమల్లు, పైళ్ల మచ్చగిరి, రాంపాక రాములు, రాంపాక మల్లేష్, ఎల్ల నర్సిరెడ్డి, పుల్లగం దామోదర్ రెడ్డి, బత్తిని ఎల్లయ్య, జినుకల లింగయ్య, ముగ్గు నరసింహ, బత్తిని తిరుమలేష్, జినుకల నవీన్, లోతుకుంట ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాదరి గెలుపు ఖాయం

మోత్కూర్ ప్రభాతవార్త:



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవరగనం శాసనసభ సభ్యులుగా డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ మూడోసారి గెలుపుతో హ్యాట్రిక్ విజయం ఖాయమైపోయిందని, మెజారిటీయే తేల్సాల్సి ఉందని, అధికక మెజారిటీకి గులాబీ సైనికులు కృషి చేయాలని మోత్కూర్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపాల్ 9వ బూత్ ఇంచార్జిలతో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. రక్తపుటేరులు పారిన తుంగతుర్తి నియోజకవర్గంలో కాళేశ్వరం జలాలతో రైతుల కన్నీటి గోస తీర్చన ఎంఎల్ఏ గాదరి కిశోర్ కుమార్‌ని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో పార్టీలతో సంబంధం లేకుండా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న కిశోర్ కుమార్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని, తుంగతుర్తి ఎంఎల్ఏగా డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌కి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. రైతు బంధు సమితి జిల్లా సభ్యులు జంగ శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రంధాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, బూత్ కన్వీనర్ అవిశెట్టి స్వామి, కార్మిక విభాగం మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ సతీష్, 9వ వార్డు బూత్ ఇంచార్జులు జంగ నర్సయ్య, పురుగుల రమేష్, చొల్లేటి నరేశ్, అన్నందాసు రామలింగం, పిట్టల బాలయ్య, పారునంధి సూరిబాబు శర్మ, కోమటి లింగయ్య, ఎడ్ల కొండల్, నిలిగొండ సైదులు, మన్నే రాజు, అవిశెట్టి వెంకన్న, కొమురయ్య, ఆది లింగయ్, ఎడ్ల నరేశ్, చిలకమ్రి రాములు, బాబు చారి, జటంగి శ్రీను, నిలిగొండ అశోక్, అవిశెట్టి భాస్కర్, ఇక్కిరి సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సర్వసతి దేవి అలంకారంలో దుర్గామాత

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద శుక్రవారం అమ్మవారు శ్రీ సర్వసతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. తన జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ మహిళా విభాగం మండల పార్టీ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. ఆలేరు అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యే కావాలని ఆమె అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, ఎర్గోకుల జస్వంత్, సోషల్ మీడియా



కన్వీనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు

## -రాష్ట్రకమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

సిపిఎంపై అనుచిత వ్యాఖ్యాలు చేస్తే సహించబోమని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల కొందరు పనిగట్టుకొని సిపిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ పద్దతిని మానుకోవాలన్నారు. సిపిఎంకు టికెట్ కేటాయిచవద్దని చెప్పే హక్కు ఎవరికి లేదన్నారు. సిపిఎంకు టికెట్ ఇచ్చే విషయమై మా పార్టీ రాష్ట్ర కమిటి చూసుకుంటుందని, మా పార్టీకి టికెట్ ఇవ్వద్దని చెప్పడం సరైంది కాదన్నారు.మీ టికెట్ కోసం మీ అధిష్టానం వద్ద ఏమైనా చేసుకోవచ్చని హితువు పలికారు. దేశంలో రాష్ట్రంలో బిజెపి బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలనే లక్ష్యంతో ఇండియా కూటమితో చేరామని, అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కోరుకుంటుందని, అందులో భాగంగానే



దేశంలో రాష్ట్రంలో కలిసి పనిచేయాలని పార్టీలు నిర్ణయించుకున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రవినాయక్, డివైఎప్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, జిల్లా కమిటి సభ్యులు బావండ్ల పాండు, పాదూరి శశిధర్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, యల్లయ్య, వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగంలో సాంకేతికతపై అవగాహన

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

అర్హులైన వయోజనులందరూ ఓటర్లుగా నమోదు కావడంతో పాటు విధిగా ఓటు హక్కు వినియోగించుకునేలా అందుబాటులో ఉన్న అధునిక సాంకేతికతను వినియోగించుకోవడంపై స్వయం సహాయక సంఘాల వివోఎలకు శుక్రవారం స్థానిక రైతువేదికలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి డివిజనల్ పంచాయతీ నియోజకవర్గ చీఫ్‌నోడల్ అధికారి ప్రతాప్‌నాయక్ మాట్లాడుతూ ఎడ్యుకేషన్స్ అండ్ ఎలక్ట్రికల్ పార్టిపిపేషన్(స్వీప్) కార్యక్రమంలో భాగంగా బూత్‌స్థాయిలో ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. భారత ఎన్నికల కమిషన్ నిర్ధేశాల మేరకు ఓటర్లందరూ శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్దతిలో ఓటింగ్‌లో పాల్గొనేందుకు, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓటర్లను




చైతన్యపర్చాలన్నారు. అదే విధంగా సివిజిల్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం బెనర్జీ, ఎపిఎంలు కృష్ణమూర్తి, శేషన్న, సిసిలు హైమావతి, అన్నపూర్ణ, వినీల, నాగేంద్రమ్మ, రాజేష్‌తో పాటు విబికేలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ట్రైనీ ఏఎస్ఓల శిక్షణ..ఘనంగా సన్మానం

## ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి, సర్పంచ్ వెంకటరమణచౌదరి

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ట్రైనీ ఏఎస్ఓల శిక్షణ శుక్రవారంతో ముగిసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకునేందుకు ఎంపి,యూపి, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన ఏఎస్ఓలు ఈనెల 16నుండి 20 వరకు శిక్షణ కోసం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ పంచాయతీకి వచ్చారు. గ్రామంలో నిర్మించిన వర్మీకంపోస్ట్‌షెడ్,డంపింగ్‌యార్డ్, పల్లె ప్రకృతివనంతో పాటు వైకుంఠదామం తదితర అభివృద్ధి పనులు పరిశీలించి రిపోర్ట్ తయారు చేశారు. ట్రైనీ అధికారులకు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతలక్ష్మి, మండల



సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి)లు వసతి కల్పించారు. అనంతరం ఏఎస్ఓలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ, సర్వారం సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*మోతె, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సిరికొండ, సొసైటీ, సర్వారం సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తాసిల్దార్ ప్రకాష్‌రావు అన్నారు. శుక్రవారం సిరికొండ సొసైటీ ఆధ్వర్యంలో సిరికొండ, నామవరం స్టేజి సెంటర్, నామవరం, సర్వారం సొసైటీ ఆద్వర్యంలో ఉర్లుగొండ, తుమ్మగూడెం, నేరడవాయి గ్రామల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్‌కు 2203, బిగ్రేడ్‌కు 213 చెల్లించడం జరుగుతుందని అన్నారు. వడ్లల్లో తాలు, మట్టి పెల్లలు లేకుండా 17శాతం ఉంటే ప్రభుత్వం మద్దతు ధర అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఈఓలు బాణాల అనంతరెడ్డి, ఉపేందర్, సిబ్బంది శ్రీను, సతీష్, మదు రైతులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల బైండోవర్ సిఐ నర్సింహ్మారావు

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం మిర్యాలగూడ టూటౌన్ స్టేషన్‌లో పరిధిలో ఉన్న రౌడీషీటర్ల, సస్పెక్ట్ షీటర్ల, ట్రబుల్ మాంగర్స్ ట్యాంక్ బలరామ్‌సింగ్, ట్యాంక్ అజాద్‌సింగ్, మహహ్మద్ షోయబ్‌అక్తర్‌లను మిర్యాలగూడ తహశీల్థార్ హరిబాబు ఎదుట బైండోవర్ మిర్యాలగూడ టూటౌన్ సిఐ నర్సింహ్మారావు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ నిబంధనల అతిక్రమిస్తే మూడేళ్ల జైలు, లక్ష జరిమానా చెల్లించాల్సి ఉంటుందని సిఐ పేర్కొన్నారు.






## మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమం

*మునగాల, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*



శుక్రవారం మండల పరిధిలోని కేంద్ర తపాలశాఖ ఆద్వర్యంలో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా మేరా మిట్టి మేరా దేశ్, మట్టికా నమన్ వీరోన్ వందన్, అమృత కలశ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వతంత్ర సమర యోదులు చేతులతో వారి ఇండ్ల నుండి గత 15 రోజులుగా సేకరించిన మట్టిని శుక్రవారం మట్టి కుండల్లో నుండి మెటల్ కుండ ద్వారా డిల్లీ పంపించుటకు సిద్ధం చేసినారు. ఈ యం.యం.యం.డి యాత్రలో మునగాల సీఐ పీవీ రాఘవులు, ఎస్ఐ లోకేష్, సూర్యాపేట డివిజన్ తపాలా శాఖ ప్రధానికారి శ్రీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలి, మల్లయ్యయాదవ్ ఘనవిజయం సాధించాలి

*మునగాల, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*



మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించాలని, మన కోదాడ అభివృద్ధి ప్రధాత బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా నాయకులు బొల్లం మల్లయ్యయాదవ్ రెండవసారి ఎమ్మెల్యేగా గెలవాలని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం జాన్‌పహాడ్ దర్గా దగ్గర ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొర్రా వంశీనాని, బీఆర్ఎస్ మునగాల మండల అధ్యక్షులు బెల్లంకొండ ఉపేందర్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అసిఫ్ బీఆర్ఎస్ నాయకులు కాపర్తి మణికంఠ, సిద్దెల రాంబాబు, తరుణ్‌రెడ్డి, గడ్డం లక్ష్మీనారాయణ, కొల్లు సతీస్, బడుగుల వెంకటేష్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ కిరాయి దుర్వినియోగంపై విచారణకు సిద్ధం: మహిమూద్‌అలీ

*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 20 ప్రభాతవార్త*

వక్ఫ్ అస్తుల పరిరక్షణకు తనవంతు కృషి చేశానని మిర్యాలగూడ వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు మహిమూద్‌అలీ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ముస్లీం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అహ్మద్‌చావుస్‌తో కలిసి అయన మాట్లాడుతూ ఉమ్మడి ఎపి సిఎం చంద్రబాబు హయంలో రెండు హాశర్ ఖానాలను రూ.30లక్షల వ్యయంతో నిర్మించి మైనార్టీల అస్తులు కాపాడినట్లు తెలిపారు. సంస్థ కిరాయి ఎగవేసిన కొందరు కావాలని తనపై ఫిర్యాదులు చేశారని అరోపించారు. కిరాయిల వసూళ్లలో ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. వక్ఫ్ నిబంధనల మేరకు వసూలు చేసిన సొమ్ములో 7శాతం జామ చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల అధ్యక్షుడిగా నన్ను తొలగిస్తూ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు యదాతరస్థితి కొనసాగించాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. వక్ఫ్ కిరాయి దుర్వినియోగం పై ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బాబాజానీ, మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా ఇన్సూరెన్స్ పాలసీని సద్వినియోగం చేసుకోవాలి

**పెన్‌పహాడ్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** తపాలా కార్యాలయాల్లో టాటా ఏఐజి, బజాజ్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అందిస్తున్న 10 లక్షల ప్రమాద బీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ బ్రాంచ్ ఐపీపీబీ మేనేజర్ రాజేష్‌రెడ్డి, ఐపీపిబి అసిస్టెంట్ మేనేజర్ అర్రురి మణికంఠ కోరారు. మండల పరిధిలోని లింగాల, అనంతారం గ్రామాల్లో బ్రాంచ్ తపాలా కార్యాలయం, గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పాలసీలు సేకరణ క్యాంపులను సందర్శించి మాట్లాడారు. కేవలం రూ.399 వ్యయంతో ప్రమాద బీమా ద్వారా పది లక్షల రూపాయలు పొందుకోచ్చని ఈ పాలసీ తీసుకున్న వ్యక్తి వయసు 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల మధ్య ఉండాలని ఈ పాలసీ ద్వారా అనుకొని ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికే సూర్యాపేట డివిజన్‌లో ఈ పాలసీలు తీసుకొని మృతి చెందిన ఎనిమిది మందికి కుటుంబాలకు ప్రతి ఒక్కరికి పది లక్షల చొప్పున 80 లక్షల రూపాయల చెక్కులను వారి కుటుంబాలకు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా అంగవైకల్యం ఏర్పడిన వారికి లక్ష రూపాయలు వారి పిల్లల చదువుకు 30 వేల నుండి లక్ష రూపాయలు దీంతో పాటు ప్రమాదం జరిగి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంటే రోజుకు 1000 రూపాయల చొప్పున అందించడం



జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతారం సర్పంచ్ భైరెడ్డి శ్రీనివాసరెడ్డి, బిపిఎంలు పెండం తిరుపతయ్య, నలబోలు అఖిలరెడ్డి, చలిగంటి పుల్లయ్య, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలి అంటే మళ్లీ బీఆర్‌ఎస్ జెండా ఎగరాలి

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**మోతె, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** దేశంలో లేని సంక్షేమ పథకాలు, గతం కంటే ఊహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి మరోసారి అదికారంలోకి తీసుకురావాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మోతె మండలంలోని సర్వారం గ్రామంలో బారత రాష్ట్ర సమితి కార్యకర్తలతో, నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆలోచించాల్సిన తరుణమిది, అభివృద్ధి చేసే పార్టీ ఏది, అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్న నాయకుడు ఎవరు అని ఆలోచించండి సమయం వచ్చిందని తెలిపారు. గత ప్రబుత్వం హాయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కేసీఆర్ నాయకత్వంలో జరిగిన పరిణామాల పట్ల విజ్ఞులైన ఓటర్లు బేరీజు వేసుకోవాలి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన వృత్తిగా ఉండే వ్యవసాయాన్ని ఈరోజు కేసీఆర్ దేశానికే అన్నపూర్ణ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. త్రాగు, సాగు నీరు కోసం ప్రాజెక్టులను నిర్మించుకున్నాం అన్ని వర్గాల ప్రజల సగటు జీవన ప్రమాణాలు పెంచుతూ దళిత బందు, బీసీ బందు, మైనారిటీ బందు పథకాలను అమలు చేసింది. గతంలో గ్రామంల్లో ఉన్నత కుటుంబాలకు ఉండే భీమా సౌకర్యాన్ని



ఈరోజు గుంట భూమి ఉన్న రైతుకు కూడా 5 లక్షల బీమా కల్పించిన నాయకులు కేసీఆర్. రానున్న ఎన్నికల విజయం అనంతరం సగటు ప్రతి మనిషికి ఏ విధమైన కారణంతో మరణించిన 5 లక్షల బీమా సౌకర్యం కల్పించామని మేనిపెస్టోలో పెట్టారని, చేస్తున్న అభివృద్ధి కొనసాలనే సంకల్పంతో 2023 ఎన్నికల మేనిపెస్టో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రజలు చాలా విజ్ఞులు జరుగుతున్న రాజకీయ పరిణామలను గమనిస్తున్నారు. ఒక్కసారి ఓటు వేస్తే 5 ఏళ్ళ సేవకుడిగా పనిచేస్తా, నా గెలుపులో కార్యకర్తలు అందరూ బాగస్వామ్యం కావాలి, గెలిపించే బాద్యత మీది మీకు కావాల్సిన అభివృద్ధి పనులు చేసే బాధ్యత నాది, దళిత బందు, గృహలక్ష్మి అర్హులను ఎంపిక చేసి సిద్దంగా ఉన్నప్పటికీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆగిపోయాయి అన్నారు. ఎన్నికల అనంతరం ప్రతి సంక్షేమ పథకం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మదుసుదన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోనుగోటి నరసింహారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, మిక్కిలినేని సతీష్, సొసైటీ చైర్మన్‌లు ముప్పాని శ్రీదర్‌రెడ్డి, కొండపల్లి వెంకటరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జానీపాషా, దేవుల, ఆర్‌కె నాయక్, సీతారాములు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అద్యక్షులు పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిదులు, నాయకులు శ్రేయోభిలాషులు, మల్లన్న, యువసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**సూర్యాపేట అక్టోబర్ 20 ప్రభాతవార్త:**



శ్రీ సంతోషి మాత అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మునిసిపల్ కమిషనర్ పి రామాంజులరెడ్డి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ సంతోషి మాత దేవాలయంలో మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సంతోషిమాత సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. విజయదశమి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా దేవాలయములో ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం, గుప్తా బ్రాహ్మణపల్లి మురలీధర్, కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాష్, పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, గోపారపు రాజు, మున్సిపల్ అధికారులు ఎస్ .ఎస్ .ఆర్ ప్రసాద్, సుమంత్ , దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం , దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ మాత వద్ద మహాచండీ హోమం

**పెన్‌పహాడ్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయితీ వద్ద దుర్గభవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మాత విగ్రహం వద్ద శుక్రవారం జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో



బీఆర్‌ఎస్ మండల పార్టీ ఉపాద్యక్షులు దంతాల వెంకటేశ్వర్లు, మలిగి రెడ్డి సంజీవరెడ్డి, భైరెడ్డి నాగార్జునరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, వాణ, జయమ్మ, రాములు, కుక్కడపు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కనకదుర్గ దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

**వేములపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పుట్టినరోజు మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో హిందూ యువసేన ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు ఇరుగు మంగమ్మ, వెంకటయ్య, సర్పంచ్ మజ్జిగపు పద్మసుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కట్టా మట్టమ్మ వెంకటయ్య, చిరుమర్రి రమణయ్య, గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు చిరుమర్రి శ్రీనివాస్, ఆర్.వెంకన్న, జానకయ్య, శంకర్, గిరి, మహేష్, గణేష్, సత్యం, రాఘవేంద్ర, సిద్ధార్థ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# శ్రీ సరస్వతి దేవిగా కనకదుర్గ

**పెన్‌పహాడ్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**



దేవి శరన్ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా శ్రీ సరస్వతి దేవిగా కనకదుర్గ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపాల వద్ద చండీ హోమం, సామూహిక కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లింగాల గ్రామంలోని కనకదుర్గాలయంలో వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మహిళలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేసి రెడ్డి కోటిరెడ్డి, సర్పంచ్ మామిడి వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు ఇతరులు పాల్గొన్నారు.

# తంగేళ్లగూడెంలో ఫీవర్ సర్వే

**పెన్‌పహాడ్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తంగేళ్లగూడెం గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ మడిపడిగా ప్రియాంక ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫీసర్ సర్వే చేసి మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ రావడం జరిగిందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జ్వరాలు రాకుండా తగిన చర్యలు తీసుకొని జాగ్రత్తలు పాటించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, మాధవి, ఎంపీహెచ్‌ఏ ప్రేమ్‌కుమార్, వెంకటరమణ, ఆశాలు, వనజ, నీలావతి, నాగమణి, లలిత, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన ముదిగొండ శ్రీకాంత్

**ఆలేరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**



ఆలేరు అక్టోబర్ 20, ప్రభాతవార్త: ఆలేరు నియోజకవర్గంలో ఏఐసీసీ మేనిఫెస్టోను ఆరు గ్యారెంటీ కార్డులతో కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని కొరవడిందని ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం రోజున స్థానిక ఇందిరా భవనంలో బీఆర్‌ఎస్, బీజేపీ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అదికార ప్రతినిధి ముదిగొండ శ్రీకాంత్, మన్నె సంతోష్, ఆద్వర్యంలో 100 మందితో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని, అనంతరం అయిలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, సింగల్ డైరెక్టర్ సాగర్‌రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం, మల్లెల శ్రీకాంత్, మురళి, వల్లపు ఉప్పలయ్య, కర్రే అజయ్, ఆంజనేయులు, జూకంటి రమేస్, బీదన బాస్కర్, జహంగీర్, మహిళా జిల్లా అధ్యక్షులు పద్మ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయం




మోటకొండూరు ప్రభాతవార్త: ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయం అని మోట కొండూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖ్యాయమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను సోనియా గాంధీ ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన మాహాలక్ష్మి పథకం, ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2500, రూ.500 గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్, గృహ జ్యోతి పథకం ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మానానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం, ఉద్యమకారులకి 250 చదరపు గజల ఇంటి స్థలం, యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు, చేయూత పెన్షన్ ద్వారా రూ.4వేలు నెల వారి పెన్షన్, రూ.10లక్షల ఆరోగ్య శ్రీ భీమా వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని చెప్పారు. మండలంలో ప్రతి వార్డు, ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు తీసుకుని వెళ్లి ప్రజలను చైతన్య పరుస్తనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్క రాష్ట్రం అయిన కర్ణాటకలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉచిత హామీలకు మోసపోవద్దు అని కోరారు. సంక్షేమ పథకాలతో కేసీఆర్ ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఆలేరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్థానికుడిని ఆశీర్వదించి గెలిపించండి

## -కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :

వలిగొండ మండల కేంద్రానికి చెందిన నన్ను ఒక్కసారి ఆశీర్వదించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించండని డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మండల ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో మత్స్యగిరిగుట్ట దేవస్థానంలోని మత్స్యగిరిశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను ఇంటింటికి వివరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు ఆయనకు డోలు వాయిద్యాలతో దేవస్థానంలో స్వాగతం పలికారు. ఇంటింటా 6 గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా వెంకటాపురం, వేములకొండ, మద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి, గురునాథ్‌పల్లి గ్రామాలలో పర్యటించి ఇంటింటికి కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను వివరించారు. ఈ సందర్భంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. పక్క నియోజకవర్గం అతనిని రెండు సార్లు గెలిపిస్తే ఏమి చేశాడని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, తప్ప ఏమైనా చేశాడా అభివృద్ధి అంటే అదేనా అని, 10 సంవత్సరాల కాలంలో అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై ఎన్నడైనా మాట్లాడిండా, అలాంటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించి స్థానికుడినైన నన్ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చేయాలంటే పదవి కావాలి, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మన



మండలాన్ని అన్ని హంగులతో, అన్ని మౌళిక వసతులు కల్పిస్తానని, మన ప్రాంతానికి ప్రభుత్వ ఆసుపత్రులు, డిగ్రీ కళాశాల ఏర్పాటు వెంటనే చేయిస్తానని హామీ ఇచ్చారు. మండల ప్రజలంతా కలిసికట్టుగా ఉండి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, వలిగొండ సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమరయ్య, పసల జ్యోతి, విజయానంద్, నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, బత్తిని సహదేవ్, లింగయ్య, సైదులు, గరిసె రవి, ఆయా గ్రామాల, గ్రామశాఖల అధ్యక్షులు, మహిళలు, కాంగ్రెస్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి ఆశీర్వదించండి



తుర్కపల్లి ప్రభాతవార్త:

ఆలేరులో ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమిచ్చి ఆశీర్వదించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలం గంధమల్ల, ఇంద్రనగర్, వీరారెడ్డిపల్లి, ఎస్టీ బండల్, కోనాపూర్, ఇబ్రహీంపూర్, దత్తాయపల్లి, వేల్పుపల్లి, వెంకటాపూర్, మల్కాపూర్, బిలియా తండా గ్రామాల్లో మొదటి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పది సంవత్సరాల కాలం గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలను నెరవేర్చలేదని, తెలంగాణ కోసం విద్యార్థులు, సకల జనులు ఆత్మబలిదానాలను చూసి చెల్లించి తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన నాయకురాలు సోనియాగాంధీ అని అన్నారు. ఆరు గ్యారెంటీ స్కీం పథకాన్ని గెలవగానే అమలు చేస్తామని అన్నారు. కేసిఆర్ మాటల మనిషి అని చేతల్లో లేదని, రాష్ట్రం అప్పుల మాయమైపోయిందని అన్నారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆలేరులో ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆలేరును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అధికారంలో లేకున్నా ఆపద సంపదల్లో ఆదుకున్నానని ఒక్కసారి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ధనావత్ మోహన్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రాజారాం, మండల ఉపాధ్యక్షులు బొంత రాములు, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టీసీ సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్, గంధ మల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల యూత్ అధ్యక్షుడు ఎల్లేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంగెం వర్కట్‌పల్లి, గోకారం, జాలుకాలువ, వెమలికాలువ, బూర్గగడ్డ, నాగారం, లింగరాజుపల్లి, నాతాళ్ళగూడెం, అక్కంపల్లి, మందాపురం, రెడ్లరేపాక, వెలువర్తి, లోతుకుంట, నర్సాయిగూడెం, యం.తుర్కపల్లి, వేములకొండ, దుప్పల్లి, నర్సాపురం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు అధ్యక్షురాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ .. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, మధ్య దళారీలను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దని అన్నారు.

# -వెల్మజాలలో మహా చండి హోమం

గుండాల ప్రభాతవార్త:

వెల్మజాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని దుర్గామాత మండపం వద్ద శ్రీ మహాచండి హోమం వేదపండితులు వేణుగోపాలచార్యులు, సుధీర్ చార్యుల చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెల్మజాల మాజీ సర్పంచ్ దాస సుబ్రమణ్య ప్రసాద్, మాజీ ఎంపీటీసీ వల్లపురెడ్డి నర్సింహారెడ్డి, సంగి శ్రీనివాస్, సంగి బాలరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు సింగారం నర్సింహ, తైదల శరత్ బాబు, చొప్పరి వినోద్ కుమార్, వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి, బొడ్డుపల్లి నరేష్, కోల సతీష్, సంగి ప్రసాద్, సిలివేరు రాజు, సింగారం నాగరాజు, ననుబోతుల రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం డిసిఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి రైతు పండించిన ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, దళారులను ఆశ్రయించకుండా రైతులు జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వీరాబాయి, మండల వ్యవసాయ అధికారి ఎన్స్పెక్టర్ వెంకటరెడ్డి, క్లస్టర్ అధికారి వెంకట్రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీధర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

మోటకొండూర్, ప్రభాతవార్త :

మోటకొండూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మరియు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతిదేవి అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు

**మేళ్ళచెరువు అక్టోబర్ 20 ప్రభాతవార్త**

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో సరస్వతీదేవి అమ్మవారి సన్నిధిన సామూహిక కుంకుమార్చనలు, సామూహిక అక్షరాభ్యాసములు, పంచామృత అభిషేకములు, హోమములు, నిత్యపూర్ణాహుతి, హారతులు, అన్నప్రసాద వితరణ,భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, బాను కిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచారు ్యలు, సురేంద్రశర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మహా అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త**

దేవి శరన్నవరా త్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం 6వరోజు నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవారిని శ్రీసరస్వతి దేవిగా అలంకరించి సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు. స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతుల ఆద్వర ్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు, ఉగ్రదండి శివప్రసాద్‌శర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో భక్తులుపాల్గొని సరస్వతిదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలో ్ల నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంలో పిల్లలు పాల్గొనడంతో ఆలయపరిసర ప్రాంతాలు 14వ వార్డులో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో నిర్వహించిన కుంకుమ పూజా కార్యక్రమంలో ముని ్సపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. మహా అన్నదాన కార ్యక్రమానికి పట్టణం నుండే కాకుండా పరిసర మండలాల నుండిభక్తులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతం కోలాహలంగా మారింది. స్థానికంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీహరిహరపు త్ర అయ ్యప్ప స్వామి ఆలయానికి ముఖ ద్వారం ప్రారంభం వేద మంత్రాల మధ్య భక్తి శ్రద్ధలతో సాంప్రదాయసిద్ధంగా పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఆయా ఆలయ కమిటీలు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# 8 గంటల పని విధానం కొనసాగించాలి

## - ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త**

రైస్ మిల్లు కార్మికులకు 8 గంటల పని విధానం కొనసాగించాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఐక ్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పార్‌బాయిల్డ్ రైస్ మిల్లు వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లు యాజమానా ్యలు రెండు సంవత్సరాలకొకసారి కార్మికులకు చేసుకునే పని ఒప్పందం ప్రకారం నడుచుకోవాలనా ్నరు. కొత్తగా 12 గంటల పని విధానం అమలు చేయడం సరైందికాదని అన్నారు. బాయిలర్ వద్ద ఇద్దరు డ్రైవర్లను కొనసాగించాలని, కాంట్రాక్ట్ వ్యవస్థను రైస్ మిలు ్ల విధానంలో రద్దు ్ద చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల కార్మికులతో సమ్మె బాట పట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్‌కెవి నియోజకవర్గ అధ ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, నాయకులు బెల్లంకొండ గురవయ్య, చలిగంటి జానయ ్య, చలువాది సైదులు, కోటేశ్వరరావు, మల్లయ్య, పాశం రామరాజు, చింతకాయల రాము, ఇంటి తిరుపయ్య, వీరబాబు, పర్వతాలు, సుబ్బారావు, వెంకన్న, ఎర్రయ తదితరులు పాల్గొన్నారు.



# 5.80లక్షల నగదు పట్టివేత ఎస్ఐ నర్సింహులు

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 20 ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో రూ.5.80లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన భూత్పురి వెంకటరెడ్డి దాచేపల్లి వద్ద చిట్యాల వైపు వెళ్తుండగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు, మిర్యాలగూడ రూరల్ పోలీసులు తనిఖీలు చేయడంతో నగదు పట్టుబడిందని తెలిపారు. నగదుకు సంబంధించిన ఆధారాలు ఏమి చూపించకపోవడంతో నగదును సీజ్ చేసి రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు. ఆయన వెంట ఎఎస్ఐ ఉమాపతి, బిటినాయక్‌లున్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 20 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వేపలసింగారం రోడ్డులో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు సెక్రటరీ నరేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ధాన్యానికి ఎ గ్రేడ్ కింద రూ.2,203, కామన్ రకంకు రూ.2183 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు.ధాన ్యం లో తేమ శాతం 17కు మించకుండా తూర్పారపట్టి తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు కంచర్ల మధుసూదనరెడ్డి, దేవరం మల్లేశ్వరి, ఇందిరాల లక్ష్మి, కందుల పద్మ, లచ్చిరాంనాయక్, గోనుల శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, పులిచింతల అమృతారెడ్డి, బొంత బ్రహ్మారెడ్డి, పరపతి సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త**



కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి కొండా కోటయ్య అన్నారు. కల్లు గీతపనివారల సంఘం ఏర్పడి 66 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ సంఘం జెండాను ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత అమరజీవి ధర్మభిక్షంగౌడ్ఆధ్వర్యంలో ఈ సంఘం ఆవిర్భవించి ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. గీతపనివారల మీద పన్నుల రద్దు, వనపెంపకం కోసం 5 ఎకరాల భూమి, చనిపోయిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా వంటి పథకాలను సంఘం ఆధ్వర్యంలో అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పోజుసూర ్యనారాయణ, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, బత్తిని మల్లయ ్య, సత్యనారాయణ, సోమగాని నర్సింహ, గుండు పాపులు, అంతటి నర్సయ్య, పాశయ ్య, లింగయ్య, అయిల వెంకన్నగౌడ్‌లు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 25వ వార్డులో గల సీతారాంనగర్‌లో దుర్గాదేవి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 3వేల మందికి అన్నదానం చేశారు. కమిటి ఆధ్వర్యంలో అన ్నదానం నిర్వహించేందుకు మహిళలంతా ఒకే రంగు చీరెలతో కార్యక్రమం నిర్వహించడం విశేషం. పూజా కార ్యక్రమంలో భాగంగా 100 మంది మహిళలతో కుంకుమపూజ, చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, వరలక్ష్మి నాగరాజు, నాయకులు సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, రామ్మూర్తి, లాలుగౌడ్, పిల్లి శివశంకర్, యల్లావుల ఉపేందర్, లోకేష్, రాము, రమేష్, సీతయ ్య, నర్సింహారావు, ఒర్సు వెంకన్న, నాగమణి, చాముండేశ్వరి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యుని నిర్లక్ష్యం, గేదె మృతి

### - రూ.లక్ష నష్టపోయిన యజమాని

**గరిడేపల్లి అక్టోబర్ 20 ప్రభాతవార్త**



గరిడేపల్లి మండలంలోని పొనుగోడులో పశువైద్యశాలలో వైద్యుడు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో రూ .లక్ష విలువ చేసే గేదె మృతి చెందినట్లు బాధితుడు జోగు సుధాకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గర్భం దాలి ్చన చూడి గేదెను వైద్యం కోసం పశువైద్యశాలకు తీసుకురాగా వైద్యుడు లేకపోవడంతో చరవాణి ద్వారా తెలిపినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన గేదెకు సరైన వైద్యం అందించకపోవడంతో దూడ, గేదె మరణించినట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పశువైద్యుడిపై చర్య తీసుకోవాలని కోరారు.

# బిజెపి టిఆర్ఎస్ పార్టీలను ఓడించండి

**వేములపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వేములపల్లి, మాడ్గులపల్లి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. దేశంలో మత విద్వేషాలు సృష్టించి లబ్ధిపొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ సంపదలను బడాబాబులకు అప్పచెప్పుతూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అధికారులు ఉన్న కెసిఆర్ పదేళ్ల కాలంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ప్రజలపై పన్నుల రూపంలో వసూలు చేసిన ధనాన్ని సంక్షేమ పథకాలు తీసుకవచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని చెప్పారు. అహంకారం నిరంకుశత్వంతో కెసిఆర్ పాలన సాగిస్తున్నాడని చెప్పారు. ఇలాంటి పార్టీలను జరగబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. కే ంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. వామపక్ష ప్రజాతంత్ర వాదులను గెలిపించి చట్టసభలకు పంపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబి ్బకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, వేములపల్లి, మాడ్గులపల్లి మండల కార్యదర్శిలు పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దండ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో 200మంది కార్యకర్తలతో కాంగ్రెస్‌లో చేరిక

**పెద్దవూర, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**



మండలంలోని పర్వేదుల గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి 200మంది అనుచరులతో శు క్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో పర్వేదుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దండ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర ఏండ్ల కాలంలో గ్రామాభివృద్ధి కోసం తన సొంత డబ్బులు ఖర్చు చేసినప్పటికి ఇప్పటికి బిల్లులు రాక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నానన్నారు. గ్రామంలో దళితబంధు, బిసిబంధు, గృహలక్ష్మి వంటి పథకాలను ఎమ్మెల్యే పేదలకు కాకుండా వేరే వారికి ఇవ్వడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలకు పథకాలు అందకపోవడంతో మానసిక క్షోభకు గురై వారికి ఏమి సమాధానం చెప్పలేక పార్టీ మారుతున్నట్లు తెలిపారు.

### వచ్చేది మన ప్రభుత్వమే:

వచ్చేది మన ప్రభుత్వమే అని కుందూరు జానారెడ్డి అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని అయినప్పటికి టిఆర్ఎస్‌కు ప్రభుత్వం కట్టబెట్టితే తొమ్మిదేండ్ల కాలంలో మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి రాజ్యమేలిందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ భృతి, రుణమాఫీ ఇస్తానని చెప్పి ఏ ఒక్కటి కూడా అమలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. 40రోజులు ఓపిక పడితే వచ్చే మన ప్రభుత్వంలో ప్రతి ఒక్క మహిళలకు రూ.2500లతో పాటు, ఇండ్లు లేని వారికి రూ.5లక్షలతో ఇండ్లు ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500లకే ఇస్తామని, నిరుద్యోగులకు ఆయా శాఖలలో ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుందూరు రఘువీర్‌రెడ్డి, మాజీ జడ్పీవైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌నాయక్, దండ రంగారెడ్డి, శ్రీరాములు, పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 20 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా సరస్వతిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**మఠంపల్లి అక్టోబర్ 20 ప్రభాతవార్త**



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారు శ్రీ మహాసరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం పంచామృత అభిషేకాలు, సుహాసినిలచే లలితా సహస్రనామయుక్త కుంకుమార్చనలు, నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి, శరత్‌చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారు సరస్వతిదేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తుండటంతో దేవాలయ కమిటి ఆధ్వర్యంలో 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీవారు చిన్నారులకు పలకలు ఉచితంగా అందజేశారు. ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొని తరించారు.




## బిజెపి టిఆర్ఎస్ పార్టీలను ఓడించండి

### -వామపక్ష ప్రజాతంత్ర వాదులను గెలిపించండి

**వేములపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వేములపల్లి, మాడ్గులపల్లి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. దేశంలో మత విద్వేషాలు సృష్టించి లబ్ధిపొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ సంపదలను బడాబాబులకు అప్పచెప్పుతూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అధికారులు ఉన్న కెసిఆర్ పదేళ్ల కాలంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ప్రజలపై పన్నుల రూపంలో వసూలు చేసిన ధనాన్ని సంక్షేమ పథకాలు తీసుకవచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని చెప్పారు. అహంకారం నిరంకుశత్వంతో కెసిఆర్ పాలన సాగిస్తున్నాడని చెప్పారు. ఇలాంటి పార్టీలను జరగబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. కే ంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. వామపక్ష ప్రజాతంత్ర వాదులను గెలిపించి చట్టసభలకు పంపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబి ్బకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, వేములపల్లి, మాడ్గులపల్లి మండల కార్యదర్శిలు పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పేరుతో మోసపోయిన విద్యార్థిని మౌనిక

**చింతలపాలెం అక్టోబర్ 20 ప్రభాతవార్త**



సైబర్ వలలో పడి ఉద్యోగం పేరుతో మోసపోయిన ఒక ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన చింతలపాలెం మండలం కొత్తగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. స్నేహితులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెంకు చెందిన కర్లపూడి సుబ్బారావు రెండవ కుమార్తె కర్లపూడి మనిక (22) కోదాడలోని ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం చదువుతుంది. ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఇటీవలఆమెను కొందరు నమ్మించారు. వారి మీద నమ్మకంతో ఆమె స్నేహితురాలి వద్ద రూ.28 వేలు అప్పుగా తీసుకుంది. ఆన్‌లైన్‌లో స్నేహితుల కుటుంబ సభ్యుల డెబిట్ కార్డు ద్వారా చెల్లించినట్లు తెలిపారు. ఉద్యోగం ఇప్పిస్తామన్న వ్యక్తుల నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో, డబ్బులిచ్చిన స్నేహితులకు సమాధానం చెప్పడంలో ఆమె మానసిక ఒత్తిడికి లోనై గురువారం ఉదయం తల్లిదండ్రులు పొలానికి వెళ్లడంతో ఇంట్లో ఉన్న పురుగు మందు తాగిఆత్మహత్య చేసుకుంది. తన కూతురు మృతిపై ఎవరిపై అనుమానం లేదని తండ్రి కర్లపూడి సుబ్బారావు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

పాలకుర్తి సర్పంచ్ జగన్ శుక్రవారం మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. తన తండ్రి అయినటువంటి దుర్గం పోచమల్లు స్మారకార్థం క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ దుర్గం జగన్ పేర్కొన్నారు. బసంతనగర్ ఎయిర్ పోర్టు ప్రాంతంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఉత్తమ ప్రతిభను కనబరిచిన జట్లకు బహుమతులుంటాయని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్‌పై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉంది

### ... టిడిపి



*మర్రిగూడ,20అక్టోబర్,ప్రభాతవార్త :*
పది సంవత్సరాల సుదీర్ఘ బిఆర్ఎస్ పాలనపై ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతో ఉన్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. మర్రిగూడెం మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న అధ్యక్షతన మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు బిఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ నెరవేర్చలేదని ఆరోపించారు.ఇండ్లు ,ఉద్యోగాల భర్తీలాంటి ముఖ్యమైన విషయాలను విస్మరించిందని, పరీక్షా పత్రాల లీకేజిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు.గత హామీలు అమలు చేయని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.కిష్టరాయిపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితుల డిమాండ్లు పరిష్కరిస్తామని మోసం చేశారని,ప్రాజెక్టులను పూర్తిచేయడంలో ,నిధులు విడుదల చేయడం లో కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.టిడిపి హయాంలోనే నియోజక వర్గ ప్రజలకు తాగునీరు ఇచ్చిన నాయకుడు చంద్రబాబు అన్నారు. ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ టిడిపిని ఆశీర్వదించాలని కోరుతామన్నారు. ఎన్నికల కోసం పార్టీ యంత్రాగాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, తెలుగు యువత రాష్ట్ర నాయకులు ముద్దం శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, సత్యనారాయణ రెడ్డి , వావిళ్ల సత్తయ్య, శ్రీరాములు, చిన్న, బూరెల మల్లేష్, భూపతయ్య, మునగాల శ్రీనివాస్‌రావు,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

### ...సిపిఎం డిమాండ్




*మర్రిగూడ,20అక్టోబర్,ప్రభాతవార్త :*
పాలకులు వాగ్దానాలు తప్ప పనులు పూర్తి చేయడంలో విఫలం చెందారని సంవత్సరాల తరబడి చర్లగూడెం, కిష్టరాంపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయలేక పోయారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. వెంటనే ప్రాజెక్టులను పూర్తి చేయాలని,భూనిర్వాసితులకు నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం మర్రిగూడ మండలం సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశం నీలకంఠం రాములు అధ్యక్షతన మర్రిగూడ ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది.కార్యక్రమానికి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూ నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజి ద్వారా ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, వెంటనే నష్ట పరిహారం అందించాలన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు డబుల్ బెడ్‌రూం , ధళితులకు మూడెకరాల భూమి, దళితబంధు తదితర హామీలు నెరవేర్చాలని అన్నారు. దేశరాజకీయాలలో బిజెపి ప్రజలను వంచించడానికి మరోసారి మునుగోడులో ప్రయోగం చేస్తుందని , ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటుతామని అన్నారు.గ్రామగ్రామాన ప్రజలను చైతననయం చేస్తూ ఈ నెల 28న మర్రిగూడ మండల కేంద్రంలో విస్తృత జనరల్‌బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యధర్శి ఏర్పుల యాదయ్య, కొట్టం యాదయ్య, చల్లం ముత్యాలు,సత్తయ్య చొప్పరి హనుమంతు, ఉప్పునూతల వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి తెచ్చినా నేనే పూర్తి చేసా-చిరుమర్తి

### రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

### ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తా





*నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త*
2009లో వైఎస్ఆర్ హయాంలో ఉదయ సముద్రం ప్రాజెక్టును కోమటిరెడ్డి శంకుస్థాపన చేయించినప్పటికీ నియోజకవర్గం సస్య శ్యామ లంగా కళకళడాలనే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మెప్పించి, ఒప్పించి రెండువందల కోట్లు మంజూరు చేయించి ప్రాజెక్టును పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించామని నకిరేకల్ శాసన సభ్యులు చిరమర్తి లింగయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ రోడ్‌షో అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన పార్లమెంటు సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. తాను బుద్ధిఎరిగిన నాటినుండి నార్కట్‌పల్లి ప్రజల శ్రేస్సు కొరకు పాటుపడుతున్నాని, రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ప్రజల ఆశీర్వాదం తోనే ఎదిగానని మరోమారు అవకాశ మిచ్చి అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు.నార్కట్‌పల్లి ప్రధాన రహదారిని విస్తరించి సెంట్రల్ లైటింగ్‌తో తీర్చి దిద్దేందుకు చేస్తున్న విస్తరణ పనులలో భాగంగా రోడ్డుపై తమ షాపులు మరియు ఇండ్లను కోల్పోయిన వాళ్ళకు ప్రత్యామ్నాయాలు తప్పక చూపిస్తామని హామీ ఇచ్చారు.అభివృద్ధి జరిగేట పప్పుడు కొందరు నష్టపోతారు కానీ చాలా మందికి అవి లాభదాయకం కాబట్టి చేప డుతున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.కేసీఆర్ బాటలో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి చిరుమర్తి లింగయ్య అహర్నిషలు కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్‌కు పూర్తి మద్దతునిచ్చి కేసీఆర్‌ను ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రిని చేసి తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే పథంలో తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. కార్య క్రమంలో అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి ,అన్ని గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామాల నుండి తరలి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

# దుర్గామాత సేవలో గూడూరు

*బీబీనగర్, అక్టోబర్ 20 పభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీ దుర్గామత సేవా సమితి ఆద్వ ర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నతవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యమ్రకంలో అరిగె వెంకటేశం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోనగిరి బాలరాజు, పొన్న మహేష్, ఉప సర్పంచు రంగ గోపాల్‌గౌడ్, మాజీ ఉప సర్పంచు కనకబోయిన గోపాల్, కడెం పాండురంగం, పెంటబోయిన ఎట్టయ్య, రాజమల్లేశం తదితరులున్నారు.

# పైళ్ల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

*బీబీనగర్, అక్టోబర్ 20 పభాతవార్త*



భువనగిరి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తాలు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# 101 చీరలతో అమ్మవారి అలంకారం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త*



జ్ఞానానికి అధిదేవత శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులను కరుణి స్తున్న దుర్గా దేవిని వివిధ అలంకారాలలో భక్తులు కొలుచుకుంటున్నారు. నార్కట్‌పల్లి పట్టణ ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవి భవన్‌లో నిర్వ హిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా భక్తు లు ప్రతిరోజు వినూత్నంగా అమ్మవారిని సేవిస్తున్నారు. శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారి కృప అందరికీ కలగాలనే సంకల్పంతో అమ్మవారిని 101 చీరలతో అలంకరింపజేశారు.రంగులరంగుల చీరలతో కాంతులీనే అమ్మవారిని దర్శించుకోడానికి రెండు కళ్ళూ చాలలేదు భక్తులకు.కార్యక్రమాలలో భాగంగా సాయంకాలం పూజలో వైశ్యుల కులదైవం వాసవీమాత అభిషేకములు నిర్వహించనున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

# అదరహో సంపత్ ..!

**-8వేల చాక్పీసులతో యాదాద్రి దేవస్థాన నమూన ఏర్పాటు**

**-అభినందనలు తెలిపిన దేవస్థాన ఈవో గీతారెడ్డి**



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** 8వ తరగతి చదువుతున్న నాటి నుండి చాక్పీసులపై బొమ్మలు వేసే ప్రక్రియపై మక్కువ పెంచుకున్న ఓ యువకుడు ఒక ప్రత్యేక కళానైపుణ్యాన్ని ప్రదర్శించి అరుదైన కళాపోషణను తన ఖాతాలో వేసుకున్నాడు. వివరాలలోకి వెళితే .. హైద్రాబాద్‌లోని జియాగూడ వాస్తవ్యుడు సూరం సంపత్‌కుమార్ 8వ తరగతి చదువుతున్న నాటి నుండి చాక్ పీసులపై బొమ్మలు వేయడం ప్రాక్టీస్ చేస్తూ ప్రస్తుతం జేఎన్‌టీయూలో చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన నమూనాను సుమారు మూడు మాసముల వ్యవధిలో 8వేల చాక్పీసులతో అత్యంత సుందరంగా తయారు చేసి శుక్రవారం యాదాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డికి అందజేశారు . ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి, దేవస్థాన అధికారులు సురవరం సంపత్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి, శ్రీస్వామి వారి ప్రసాదాలను అందజేసి ప్రశంసలతో ముంచెత్తారు.





# ఉమ్మడి జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ఎన్నికల పర్సస్ సెక్రెటరీ సమీక్ష



**భువనగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ ఉమ్మడి జిల్లాల కలెక్టర్‌లతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి విధులు, కేటాయించిన రదేశాలు సూచించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్‌లతో శిక్షణా తరగతులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్ తదితరులు పాల్గొన్నారు.



# క్రమబద్ధీకరణతో సరి

**- 70 రోజులు గడుస్తున్నా అందని వేతనాలు**

**- అర్ధాకలితో అలమటిస్తున్న చిరు ఉద్యోగులు**

**- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**



**గుండాల, ప్రభాతవార్త :** ఏళ్ళనాటి కల నెరవేరినా .. కొత్త ఉద్యోగంలో చేరి రెండు నెలలు పూర్తయిన నయా పైసా చేతికి రాక తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. పండగ పూట చిరుద్యోగుల కడుపులు మాడ్చుకోవాల్సిన దుస్థితి దాపురించింది. వారంతా ఒకప్పుడు గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏ). సర్వీస క్రమబద్ధీకరణతో ఎంతో సంబురపడ్డారు. తీరా ఆ సంతోషం ఇప్పుడు కనిపించకుండా పోతోంది. ప్రభుత్వం ఆయా శాఖల్లో సర్దుబాటు చేసి 70 రోజులు గడిచినా వేతనాలు చేతికి అందక కుటుంబ పోషణకు పడరాని పాట్లు పడుతున్నారు. ఇంటి అద్దె చెల్లించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా 67 ఏళ్ళకు పైబడిన వీఆర్‌ఏ కుటుంబాల నుండి వారసులుగా చదువుకున్న వారైతే ఆయా విద్యార్థులను బట్టి జూనియర్ అసిస్టెంట్ రికార్డు అసిస్టెంట్ ఇతర హోదాల్లో సర్దుబాటు చేయనున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొని ఉంది. 70 రోజులు గడిచిపోతున్నా నేటికి వీరికి ఎక్కడ ఉద్యోగ బాధ్యతలు సర్దుబాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఫలితంగా వీరు విధి నిర్వహణ బాధ్యతలు ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. వీరికి సైతం 70 రోజులు గడిచిపోతున్న వేతనాలు అందించకపోతుండడంతో పండుగ పూట పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఇది సర్దుబాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ స్పెషల్ సెక్రటరి కే.రామకృష్ణారావు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందులో రెవెన్యూ శాఖలో 680, పురపాలక శాఖలో 159, ఇరిగేషన్ శాఖలో 1051, మిషన్ భగీరథలో 432 పోస్టులను సర్దుబాటు చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెవెన్యూ శాఖలో 70 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 80 రికార్డు అసిస్టెంట్ పోస్టులుగా, 41 పోస్టులు ఆఫీసు సబార్డినేట్‌లుగా, ఇరిగేషన్ శాఖలో లష్కర్, హెల్పర్‌లుగా 205 పోస్టులు, మిషన్ భగీరథ శాఖలో 102, పురపాలక శాఖలో 46 పోస్టులు వార్డు ఇంచార్జ్‌లుగా సర్దుబాటు చేశారు. అదే నల్లగొండ జిల్లాలో రెవెన్యూ శాఖలో 124 జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా, 88 రికార్డు అసిస్టెంట్ పోస్టులుగా, 23 ఆఫీసు సబార్డినేట్‌గా, పురపాలక శాఖలో వార్డు ఇంచార్జీలుగా 62 పోస్టులుగా, ఇరిగేషన్ శాఖలో 512 మందిని లష్కర్, హెల్పర్లుగా, మిషన్ భగీరథ శాఖలో 192 పోస్టులను సర్దుబాటు చేశారు. అదే సూర్యాపేట జిల్లాలో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా 91 పోస్టులు, రికార్డు అసిస్టెంట్‌లుగా 108 పోస్టులు, ఆఫీసు సబార్డినేట్ పోస్టులుగా 55 పోస్టులను, పురపాలక శాఖలో 62 పోస్టులను వార్డు ఇంచార్జ్‌లుగా, ఇరిగేషన్ శాఖలో 334 మందిని లష్కర్, హెల్పర్‌లుగా, మిషన్ భగీరథలో 138 పోస్టులను సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాకు సర్దుబాటు చేసిన వీఆర్‌ఏలను ఆయా శాఖల్లో సర్దుబాటు చేస్తూ వారికి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆగష్టు 10న ఈఆర్‌ఏలను ఆయా శాఖల్లో సర్దుబాటు చేస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. కేటాయించిన శాఖల్లో సంతోషంగా చేరిన వారిని ఇంకా ఉద్యోగులుగా గుర్తించడం లేదు. విధుల్లో చేరి 70 రోజులు పూర్తియినా ఉద్యోగ గుర్తింపు సంఖ్య కేటాయించకపోవడం వారంతా అయోమయంలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏల సర్వీసును క్రమబద్దీస్తూ వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తూ ఆగష్టు 8న జీవో నెంబర్ 81ను విడుదల చేసింది. ఈ మేరకు విద్యార్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్ మొదలుకొని రికార్డు అసిస్టెంట్, సబార్డినేట్‌లు, దిగువస్థాయి గ్రేడ్ కలిసిన ఉద్యోగులను ఎంపీక చేస్తూ ఆగష్టు 10న నియామక ఉత్తర్వులు సైతం జీవో చేసింది. డిగ్రీ, పీజీ అర్హతలు ఉన్నవారికి జూనియర్ అసిస్టెంట్‌లుగా, పదో తరగతి, ఇంటర్ అర్హత ఉంటే రికార్డు అసిస్టెంట్‌లుగా, తొమ్మిదవ తరగతి అంతకంటే తక్కువ తరగతి, నిరక్షరాస్యులకు లాస్ట్ గ్రేస్ సర్వీసు ఉద్యోగాల్లో సర్దుబాటు నియమించాలని, వారికి జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేట్, చైన్మెన్లుగా సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. హై కోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో అధికారులు హడావుడిగా నియామక పత్రాలు అందజేయడం అప్పట్లో విధుల చేరికపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అన్ని శాఖల వారికి ఒక చోట పిలిచి రిలీఫ్ ఉత్తర్వులను ఇచ్చిన రోజునే కొత్త స్థానాల్లో చేరినట్లుగా సమ్మతి పత్రాలు రాయించుకున్నారు. తాజా పరిణామాలతో పూర్వ వీఆర్వోలుగా ఉన్నారు. వతనాలు రాకపోవడం ఒక సమస్య అయితే, ఎంపాయి ఐడీని కేటాయించకపోవడంవారిని మరింత గందరగోళానికి గురిచేస్తుంది. ఇతర జిల్లాల నుండి వచ్చిన వారి పరిస్థతి మరీ దయనీయంగా మారింది. పండుగ పూట తీవ్ర అవస్థలకు గురి కావాల్సిన దుస్థితి నెలకొన్నదని పలువురు వీఆర్‌ఏలు వాపోతున్నారు.

# మునుగోడులో 26న సిఎం కెసిఆర్ బహిరంగ సభ

**భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్‌పి కె.అపూర్వరావు**

**మునుగోడు అక్టోబర్ 20 ప్రభాతవార్త :** ఈనెల 26న తెలంగాణ రాష్ట్ర సిఎం కెసిఆర్ నిర్వహించే బహిరంగ సభ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మునుగోడులో ఏర్పాటు చేసే సభ ప్రాంగణాన్ని, హెలిపాడ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలం ఏర్పాట్లను ఎస్‌పి కె.అపూర్వరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యస్.బి.డీఎస్పీ సోమ్‌నారాయణ్‌సింగ్, నల్లగొండ డీఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, చండూరు సిఐ వెంకటయ్య, మునుగోడు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా

తిరుమలగిరి, తిరుమలగిరి రూరల్, నాగారం, శాలిగౌరారం

సంప్రదించాల్సిన చిరునామా

జె.వెంకటరత్నం వార్త ఆర్ఎమ్

ఉమ్మడి నల్గొండ జిల్లా

సెల్ : 8008003364